


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక : 269 | కర్నూలు | గురువారం 13- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## "కాశ్మీర్ మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందేలా మనం చూద్దాము.

### మాదక ద్రవ్య రహిత సమాజమే ధ్యేయంగా కృషి

గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారితో కలిసి 20,000 మంది యువత మాదకద్రవ్య రహిత భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేశారు "కాశ్మీర్ యువత ప్రేమతో నిండిన హృదయాలను కలిగిన వారు.

వారు చైతన్యవంతులు, కేంద్రీకృతమైన వారు, పూర్తి సామర్థ్యం కలిగిన వారు" అని ఏడు సంవత్సరాల తర్వాత కాశ్మీర్ పర్యటించిన సందర్భంగా గురుదేవ్ అన్నారు.




కాశ్మీర్ : గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారితో కలిసి 20,000 మంది యువత మాదకద్రవ్య రహిత భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేశారు "కాశ్మీర్ యువత ప్రేమతో నిండిన హృదయాలను కలిగిన వారు. వారు చైతన్యవంతులు, కేంద్రీకృతమైన వారు, మిగతా 2లో

## మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు




మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.
నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరై మత్స్య శాఖపై రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు.


మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మిగతా 2లో

## ఢిల్లీ పేలుడు కుట్రదారులను

### బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుంది

భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు జరిగి 12 మంది మృతి చెందగా మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ షాకింగ్ ఘటనతో దేశం ఉలిక్కిపడింది.



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు జరిగి 12 మంది మృతి చెందగా మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా 2లో

## వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు



- ఢిల్లీ పేలుడు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే రాజా సింగ్
- పేర్లు చూసి డాక్టర్లు అనుకోవద్దు, వారంతా ఉగ్రవాదులేనని ఆరోపణ
- వారు 'జన్నత్ మిషన్' సిబ్బంది అంటూ సంచలన వ్యాఖ్యలు
- ఎంత చదువుకున్నా వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని విమర్శ

ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రంగా స్పందించారు. నిందితులుగా భావిస్తున్న కొందరి పేర్లను ప్రస్తావిస్తూ, వారు డాక్టర్లు కాదని, దేశంలో విధ్వంసం మిగతా 2లో

## ప్రజలు మాకు కూడా పదేళ్లు పాలించే అవకాశం ఇస్తారు

### 2034 వరకు మేమే: సీఎం రేవంత్

### 'కాళేశ్వరం'పై సీబీఐ దర్యాప్తులో ముందడుగేదీ?

### 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు.. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు

### పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి ప్రణాళికలు రచించి ముందుకు తీసుకెళ్తాం

ఎవరిది అగ్రికల్చర్.. ఎవరిది డ్రగ్స్ కల్చరో ప్రజలే నిర్ణయించుకోవాలి

కేటీఆర్ అరెస్ట్‌కు అనుమతి కోరితే 3 నెలలైనా గవర్నర్ స్పందించలేదు

కాలేజీల్లో అన్నీ సవ్యంగా ఉన్నట్లు తేలితే అదే రోజు 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తా


'జూబ్లీహిల్స్'లో గెలుస్తాం.. బీఆర్ఎస్ పనైపోయింది.. బీజేపీకి డిపాజిట్లూ రాదు

ఉమ్మడి ఏపీలో పదేళ్ల కాంగ్రెస్ పాలనను, బీఆర్ఎస్ పాలనను పోల్చుకొని ఓట్లేయాలి

'నేను చెబుతున్నది గుర్తుపెట్టుకోండి. అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఐదేళ్లకు ఎన్నికలు జరుగుతాయి. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉంటుంది. పదేళ్లు టీడీపీ, పదేళ్లు కాంగ్రెస్, పదేళ్లు కేసీఆర్‌కు ప్రజలు అవకాశమిచ్చారు. మాకు కూడా పదేళ్లు అధికారమిస్తారు. ఈ పదేళ్లలో 100 ఏళ్లకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రచించి ముందుకు తీసుకెళ్తాం. 2004-14 వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోయిన అభివృద్ధిని 2024-34 మధ్య కొనసాగిస్తాం. ఇప్పటికి రెండేళ్లయింది. ఇంకో ఎనిమిదేళ్లలో అన్నీ పూర్తి చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను వచ్చే నెలలో ఆవిష్కరిస్తామన్నారు.

ఆ తర్వాత విలేకరుల ప్రశ్నలకు సీఎం బదులిచ్చారు.



నేను ఇవ్వాల్సింది ప్రతి విద్యార్థికి రూ. 35 వేలే. కానీ కాలేజీలు రూ. లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. యాజమాన్యాల కోరికలు తీర్చలేదనే పగతో కళాశాలలు బంద్ చేస్తామంటున్నారు. బంద్ చేస్తే పిల్లలు నష్టపోయే విద్యాసంవత్సరాన్ని ఎవరు తెచ్చిస్తారు? బంద్ బందూకుల వల్ల సమస్య పరిష్కారం కాదు. రూల్ బుక్ ప్రకారం ఏం చేస్తున్నారో చూద్దాం.

'నేను చెబుతున్నది గుర్తుపెట్టుకోండి. అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఐదేళ్లకు ఎన్నికలు జరుగుతాయి. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉంటుంది. పదేళ్లు టీడీపీ, పదేళ్లు కాంగ్రెస్, పదేళ్లు కేసీఆర్‌కు ప్రజలు అవకాశమిచ్చారు. మిగతా 2లో

## జూబ్లిహిల్స్ లో 20 వేల నకిలీ ఓట్లు వేయించారు




- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో 20 వేల నకిలీ ఓట్లు వేయించారని బీఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేసారు.
- ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు.
- ఎన్నికల కమిషన్‌తో రేవంత్ రెడ్డి కుమ్మక్కై జూబ్లీహిల్స్ బైపోల్ లో అరాచకం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో 20 వేల నకిలీ ఓట్లు వేయించారని బీఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేసారు. ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. మిగతా 2లో

## విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది

అమెరికాలో చదువుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవన్న ట్రంప్

ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందన్న ట్రంప్




విదేశీ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి రావడం తమ దేశంలోని వ్యాపారాలకు మేలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మిగతా 2లో

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు

ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు




పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మిగతా 2లో

## ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు

భారత్, రష్యా మధ్య కీలక వలస ఒప్పందం

పుతిన్ భారత పర్యటనలో ఒప్పందంపై సంతకాలు



భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మరో కీలక ముందడుగు పడనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ మొదటి వారంలో భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య చారిత్రక వలస ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మిగతా 2లో

## ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదు



- ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు.
- ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు.

ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని మిగతా 2లో

## నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవు

### వాటిపై మంత్రి కోమటిరెడ్డి దృష్టి పెట్టాలి

### భూములు కొల్పోయిన రైతులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

### ఇదేనా బంగారు తెలంగాణ?

### రెండు ప్రభుత్వాల పాలనలో మార్పు లేదు

వారిని పట్టించుకోకపోతే రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తా..

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తేడా లేదన్న కవిత

20 శాతం తేమ ఉన్న పత్తిని కొనాలని డిమాండ్

నల్గొండలో తన ఫ్లెక్సీల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం

జాగృతి నేతలతో పెట్టుకోవద్దని ప్రత్యర్థులకు హెచ్చరిక


గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు.

రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె,జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు.

నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు.

సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు.

ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



జిల్లాసుపత్రిలో నెలకు 500 డెలివరీలు జరుగుతున్నాయని అందువల్ల ఇక్కడ "ఎపిక్యూరల్" మందు ప్రవేశపెట్టాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ కు విజ్ఞప్తి చేశారు.మేము ఆసుపత్రికి సందర్శిస్తున్నామని తెలియగానే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సైతం సందర్శనకు వస్తామని అన్నారట అని ఎద్దేవా చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు మిగతా 2లో

## రూ. 10 వేల పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం



- రాష్ట్రంలో గత నెలలో కురిసిన మొంథా తుఫాన్ కారణంగా 1,17,757 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నివేదికను సమర్పించింది.
- తుఫాన్ కారణంగా నష్టం వాటిల్లిన జిల్లాలలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారుల బృందం, దెబ్బతిన్న పంటల వివరాలను, సర్వే చేసి నివేదికను సిద్ధం చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మిగతా 2లో

# ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రండి

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**ఢిల్లీ, నవంబర్ 12 (శ్రీచక్ర):** పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం న్యూ ఢిల్లీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలతో సమావేశం కాగా ఆ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ నెల 14, 15, 20 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 14, 15, 20వ తేదీలలో 30 వ సి ఐ ఐ భాగస్వామ్య సధస్సు జరుగుతుందని, వేగంగా నడుచే కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకోండని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు

## 187 మంది లబ్ధిదారులకు 17న గృహాలు అప్పగింత

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు, నవంబర్ 12 (శ్రీచక్ర):** కర్నూలు నగర శివార్లలోని ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దుతామని, ఈ నెల 17న 187 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించారు. మరమ్మత్తులు, సదుపాయాలు, పనుల నాణ్యతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో కాలనీలో రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, రేషన్, పింఛన్, తాగునీరు వంటి సదుపాయాలను పూర్తిచేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు సౌకర్యవంతంగా నివసించేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గృహాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించారని వివరించారు. ఇటీవల మంత్రులు నారాయణ, టీజీ భరత్ సమీక్షలో తీసుకున్నా నిర్ణయంలో భాగంగా 976 మందికి టిడ్కో గృహాలను అప్పగించాల్సి ఉందని, తొలుత 17న 187 మంది లబ్ధిదారులకు అప్పగించి, తర్వాత ప్రతివారం అప్పగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి టిడ్కో ఈఈ సూర్య నారాయణ, డిఈలు గుప్తా, నరేష్, టిడ్కో అధికారి పెంచలయ్య, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి





**కర్నూలు లీగల్, నవంబర్ 12 (శ్రీ చక్ర):** డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను న్యాయమూర్తులు విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది కోరారు. జిల్లా కోర్టులో వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్ ఆదాలత్ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులలో రాజీకాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూసేకరణ కేసులు మరియు సివిల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించాలా కృషి చేయాలని కోరారు. ప్రతి రోజు ప్రీ లోక్ అదాలత్ లను పెట్టి ఎక్కువ కేసులు పరిష్కరించాలా కృషి చేయాలని కోరారు. ఈ సదస్సులో 1వ అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, 6వ అదనపు జిల్లా జడ్జి వాసు, 7వ అదనపు జిల్లా జడ్జి లక్ష్మీరాజ్యం, సిబిఐ కోర్టు జడ్జి శోభారాణి, పోక్సోకోర్టు జడ్జి రాజేంద్ర బాబు, ఏసీబీ కోర్టు జడ్జి శ్రీవిద్య, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, సీనియర్ సివిల్ జడ్జిలు మల్లేశ్వరి, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజనమ్మ అపర్ణ, అనిల్ కుమార్, అనూష, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి పాల్గొన్నారు.

# వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**మార్కాపురం. నవంబర్ 12 శ్రీ చక్ర:** మార్కాపురం ప్రకాశం జిల్లా మాజీ ముఖ్యమంత్రిని జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ ర్యాలీ లు నిర్వహిస్తున్న క్రమంలో ఇవాళ మార్కాపురం పట్టణంలోని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ ర్యాలీని పట్టణంలోని కోర్టు సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ని ప్రైవేట్ పరం చేయడం వల్ల తమ జేబులో నింపుకోవడం కోసం చేస్తున్నారని నెల్లూరు పరిశీలకులు జంక్ వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయడం వల్ల ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందుబాటులో ఉండదని ప్రభుత్వ పరం చేసేంతవరకు తమ పోరాటం ఆగదని ఇంతకన్నా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కాపురం వైయస్సార్సీపి ఇన్చార్జి అన్న రాంబాబు వెన్న హనుమారెడ్డి ఉడుమల కోటిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**జీలుగుమిల్లి నవంబర్ 12 ( శ్రీ చక్ర):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో బుధవారం అందరికీ ఇల్లు పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం భాగంగా తాటి యాకుల గూడెం గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలని భావనతో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాల కు సొంత గృహ స్వప్నాన్ని సహకారం చేసుకుంటార ని తెలిపారు రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరిన్ని గృహాలు మంజూరు కు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మునుగు రవికుమార్ . జిల్లా ప్రధాన కార్యదర్శి క రాటం సాయి. డి ఈ . నారాయణ ప్రసాద్. సర్పంచ్ వనమా రాంబాబు. హౌసింగ్ అధికారులు తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం





## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

**కర్నూలు, నవంబర్ 12 (శ్రీచక్ర):,** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం చింతలముని కాలనీ 35 వ వార్డు లో గృహ ప్రవేశాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు మాత్రమే ఇచ్చారని, అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయిస్తోందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తోందని ఆమె పేర్కొన్నారు. బీసీ, ఎస్సీలకు ?50,000 కంటే ఎక్కువ, ఎస్టీలకు ?75,000 వరకు, కొన్ని ప్రత్యేక గిరిజన తెగలకు ?1 లక్ష వరకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ప్రస్తుతం ప్రభుత్వం %ు×ణజూ% ప్రాజెక్టులలో మౌలిక వసతులు పూర్తి చేసి, ప్రజలకు ఇళ్లు అందజేయడానికి కట్టుబడి ఉందన్నారు. మార్చి చివరి నాటికి లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 900 అర్బన్ ఇళ్లలో 501 ఇళ్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. అలాగే, ఈ నెల 17వ తేదీన %ు×ణజూ%లో 200 ఇళ్లు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పేదల గృహస్వప్నాలను సాకారం చేయడంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గృహనిర్మాణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. త్వరలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (ప్మాయ్)%-%రూరల్ కింద గృహనిర్మాణాలు ప్రారంభం కానున్నాయని జేసీ తెలిపారు. ఇంకా ఇల్లు లేని అర్హత కలిగిన వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్మాయ్ పథకానికి తోడ్పాటుగా సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించేందుకు వివిధ కంపెనీలతో భాగస్వామ్యం ఏర్పరచిందని తెలిపారు. అలాగే ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి గృహనిర్మాణానికి ?2.50 లక్షల నుండి ?3.00 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని, పొదుపు సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి చివరి నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 70 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కల సాకారం కావడానికి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని,ఎవరికైనా ఇంకా ఇల్లు రాకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరైన లావణ్య, కుమ్మరి లక్ష్మి, ఏం. కమలమ్మ, మమతా, బి. సంధ్య తదితరులకు శాంక్షన్ లెటర్ లు అందజేశారు. బి. కృష్ణ వేణి, రేణుక ఇళ్లకు జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే గృహ ప్రవేశాలు చేయించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఏ పిడి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన సర్పంచుల సంఘం నాయకులు







**కర్నూలు, నవంబర్ 12 (శ్రీచక్ర):** సర్పంచుల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో 16-12-2023న కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో కేంద్రమంత్రి దేవ సింగ్ చౌహాన్ ని అడ్డుకొని నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఆ నిరసనకు సంబంధించి నమోదు చేయబడిన కేసులో భాగంగా, బుధవారం కర్నూలు నగరంలోని కోర్టుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలు అడ్డంకులు లేకుండా సాగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కోర్టుకు హాజరైన నాయకులలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యరత్న, జిల్లా కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి , జిల్లా సహ కార్యదర్శులు బండ్ల చిన్న రామప్ప, ఎం.షేక్ బాషా తదితరులు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి ఆత్మీయ స్వాగతం

















**కర్నూలు, నవంబర్ 12 (శ్రీచక్ర):** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఎయిర్ పోర్టులో తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీకి బయలుదేరారు..

# కనిగిరిలోని M S M E పార్క్లో బల్క్ డ్రగ్ పార్క్కు భూమి కేటాయించాలి.

## సీఎం చంద్రబాబుకు BDMAI నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి.



**మార్కాపురం నవంబర్ 12 శ్రీచక్ర:** మార్కాపురం ప్రకాశం జిల్లా కనిగిరిలో కనిగిరి ప్రారంభమైన ఎమ్ఎస్ఎంఈ పార్క్లో బల్క్ డ్రగ్ పార్క్ స్థాపనకు ప్రత్యేక భూమి కేటాయించాలని బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%దీణవీూ×%) సీఎం చంద్రబాబును కోరింది. %దీణవీూ×% నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ ద్వారా ఈ విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెద్దఈర్లపాడులో ఎమ్ఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సంలో పాల్గొన్న సీఎంకు డాక్టర్ ఏలూరి వినతీపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కృషిని అభినందిస్తున్నామని తెలిపారు.. ముఖ్యమంత్రి సాన్నిధ్యంలో కనిగిరి ఎమ్ఎస్ఎంఈ పార్క్ ప్రారంభమైన నేపథ్యంలో, బల్క్ డ్రగ్ పరిశ్రమకు కూడా అక్కడ స్థానం కల్పించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. బల్క్ డ్రగ్ పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత హయాంలో విశాఖపట్నంలో బల్క్ డ్రగ్ పార్క్ ప్రారంభించడం దేశవ్యాప్తంగా అనేక పార్కులకు దారితీసిందని తెలిపారు. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు బల్క్ డ్రగ్ పార్కులు ఏర్పడినప్పటికీ, ఎమ్ఎస్ఎంఈ రంగానికి చెందిన చిన్న, మధ్య తరహా యూనిట్లు స్థలాభావం కారణంగా కొత్త యూనిట్లు నెలకొల్పడం, లేదా విస్తరణ చేపట్టడం కష్టంగా మారిందనిడాక్టర్ఏలూరిరామచంద్రారెడ్డి లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుత పార్కులలో భూమి ధరలు అధికంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిమితులు కూడా ఎమ్ఎస్ఎంఈ యూనిట్లకు అడ్డంకిగా మారాయని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో కనిగిరి %మీవీజు% పార్క్ పరిధిలో బల్క్ డ్రగ్ ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల కోసం సుమారు 5,00 నుండి 1,000 ఎకరాల భూమిని కేటాయించి, రహదారులు, విద్యుత్, నీటి సదుపాయాలు, వంటి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. కనిగిరి ప్రాంతం ప్రధాన రహదారులు, పోర్టుల అనుసంధానంలో ఉన్నదని, ఇక్కడ బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పడితే కొత్త వ్యాపారవేత్తలు రావడమే కాకుండా, ఇప్పటికే ఉన్న పరిశ్రమలు పెద్దఎత్తున విస్తరణ చేపడతాయన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధికి, ముఖ్యంగా బల్క్ డ్రగ్ రంగానికి, విశేషమైన ఊతం లభిస్తుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసే అవకాశం కల్పించినందుకు స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వం ఉపసంసరించు కోవాలి.








వైసీపీ ఇంచార్జీ సూర్యప్రకాష్.

వైసీపీ శ్రేణులతో ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.

ఆర్డీవోకు వినతిపత్రం అందుచేత.

**రామచంద్రపురం,నవంబర్ 12( శ్రీచక్ర):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా రామచంద్రపురంలో నియోజకవర్గస్థాయిలో వైసీపీ శ్రేణులు ప్రజా ఉద్యమ ర్యాలి చేపట్టారు. ఈ మేరకు బుధవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి సూర్యప్రకాష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సాధించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయానికి ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడవాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఆర్.డి.ఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అనంతరం ఆర్.డి.ఓ దేవరకొండకులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు , రామచంద్రపురం పట్టణ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,ఎంపీపీలు అంబటి భవాని, మాత భారతి మురళి, మండల కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీనివాస్ పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రాష్ట్ర మాజీ ఐ.డి.సి.డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి , వైసిపి కౌన్సిలర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్ ఎంపీపీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం పేదల హక్కు అంటూ నినాదించిన మహిళలు

## పాల్గొన్న అన్నా రాంబాబు, వెన్నా హనుమారెడ్డి, జంకే వెంకటరెడ్డి




**మార్కాపురం నవంబర్ 12 శ్రీ చక్ర:** మార్కాపురం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమంను బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి మార్కాపురం నియోజకవర్గం సమన్వయకర్త అన్నా రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకే వెంకటరెడ్డి పాల్గొన్నారు.స్థానిక కోర్టు సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ కు మెమోరాండం అందజేసారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు, వెన్నా హనుమారెడ్డి, జంకె వెంకటరెడ్డిలు మాట్లాడుతూ మెడికల్ కాళాశాలలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వద్దు ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ముద్దు అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు. ఓ విద్యార్థి వైద్య విద్య పూర్తి చేయాలంటే కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. అలాంటిది 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు జగన్ అనుమతులు సాధించి నిర్మాణాలు మొదలెట్టి ముందుకెళ్తే చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద పిల్లలకు ఇక వైద్య విద్య కలగా మిగలనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజా కంటక పరిపాలనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని అన్నారు. రేపటి ఎన్నికల్లో మరోసారి ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బ్రహ్మరథంపట్టడంఖాయమన్నారు. జగన్ సంక్షేమ అభివృద్ధి రాజ్యం రావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై దశలవారీగా తమ పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోవైసిపినాయకులు,ర్యకర్తలు, విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి విద్య కీలకం

## విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్





**కర్నూలు, నవంబర్ 12 (శ్రీచక్ర):** విజయానికి విద్య కీలకమని, విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బుధవారం నగరం లోని ఏ.క్యాంప్ లో ఉన్న మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో మాంటిస్సోరి సంస్థల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమం లో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత స్వర్గీయ కళ్యాణమ్మ అంకిత భావంతో విద్యా రంగం అభివృద్ధి కి కృషి చేశారని, పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడంలో మాంటిస్సోరి విద్యాసంస్థలు కృషి చేశాయని తెలిపారు. పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, నంద్యాల ఎంపీ డాక్టర్ బి.శబరి, అనేక మంది రాజకీయ నాయకులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఐఎఎస్, ఐపిఎస్ అధికారి, వైద్యులు, న్యాయవాదులు, పైలట్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు మాంటిస్సోరి విద్యా సంస్థలలో చదువుకున్నారన్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉందన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. అసమానతలను తగ్గించడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు..విద్య సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని, పేదరిక చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు.. బాలికలు, మహిళలు చదువుకున్నప్పుడు వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా ప్రయోజనం పొందుతుందన్నారు.. ప్రభుత్వం బాలికల విద్య, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ద్వారా బాలికల విద్య ను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, దీని వల్ల సమాజానికి మేలు కలుగుతుందని గవర్నర్ పేర్కొన్నారు. విద్య బలమైన, ఆరోగ్యకరమైన సృజనాత్మక మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని సృష్టించడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనం అన్నారు. క్రమశిక్షణ మరియు సమయ నిర్వహణ ద్వారా జీవితంలో విజయం సాధించబడుతుందన్నారు. పాఠశాలలు ఈ లక్షణాలను విద్యార్థులకు చిన్నప్పటి నుండే నేర్పించాలని, విద్యార్థులు సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం లాంటివి నేర్పించాలన్నారు. ఈ నైపుణ్యాలు నేటి వృత్తిపరమైన ప్రపంచంలో చాలా ముఖ్యమైనవి అని గవర్నర్ పేర్కొన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో 50 సంవత్సరాల క్రితమే కీర్తిశేషులు కల్యాణమ్మ మాంటిస్సోరీ పాఠశాలకు పునాది వేశారన్నారు.. ఇప్పుడు 50 సంవత్సరాల తర్వాత మాంటిస్సోరీ విద్యా సంస్థలు అనేక బ్రాంచ్ లు ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు చదువును నేర్పిస్తున్నారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాంటిస్సోరి విద్యాసంస్థలు విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దారుణం

## -ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి





**మంత్రాలయం, నవంబర్ 12,(శ్రీచక్ర) :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దారుణం అని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీపీపీ విధానంలో భాగంగ మెడికల్ కాలేజీ ప్రవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి అధ్యక్షతన, జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ మంత్రాలయంలోని అబోదే హోటల్ నుండి తహసిల్దారు కార్యాలయం వరకు ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి లకు మద్దతుగా వైఎస్సార్సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలని మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారు,కానీ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలని కోరారు, వైఎస్ఆర్సీపీ తల పెట్టిన పోరాటం ప్రజా పోరాటంగా దిశ మార్చుకుని భారీ ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా మద్దతివ్వడం సంతోషమన్నారు. అలాగే మన నియోజకవర్గంలో ఏ కార్యకర్తలకైన,నాయకులకైన ప్రభుత్వం ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకునేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను, ఈ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను బేరీజు వేసుకుని మంచి ప్రభుత్వం ఎవరిదో ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని రాబోయే ఎలాంటి ఎన్నికలకైనా ఎదుర్కోవడానికి వైఎస్ఆర్సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి కోసిగి, కౌతాళం పెద్దకడుబూరు మరియు మంత్రాలయం మండల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, వైఎస్ఆర్సీపీ పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, జెడ్పీటీసీలు ఎంపీపీలు వైస్ ఎంపీపీలు,సర్పంచులు ఎంపీటీసీలు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నిజం చేస్తాం.



77 మందికి గృహ మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్.



**రామచంద్రపురం, నవంబర్ 12 (శ్రీచక్ర):** పేదవారి కలల సాకారం సొంత ఇంటికల నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో పీఎం ఏవై అర్బన్ పథకం కింద 77 మందికి గృహ మంజూరు పత్రాలు మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆర్డీవో అఖిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2029 నాటికి గృహాలు లేని వారు ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. గృహ నిర్మాణానికి గాను రూ. 2.50 లక్షలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తాయన్నారు. గృహ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, హౌసింగ్ పీడీ ఎంవి నరసింహారావు, ఈ ఈ వెంకటరమణ, డి ఈ రాంబాబు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, గరికపాటి సూర్యనారాయణ, మేడిశెట్టి సూర్యనారాయణ, కట్ట నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, ఏలూరు ఏసుదాసు, దిగుమతి వీరబాబు, బళ్ళ శివ, అల్లం శ్రీను, బరకాటి రాంబాబు, పొ నగల చంటి, పుల్లల దత్తాత్రేయ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి పోటీల్లో రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయ కేతనం.









**రామచంద్రపురం, నవంబర్ 12 (శ్రీచక్ర):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం విద్యార్థులు జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీల్లో విజయకేతనం ఎగురవేశారు.ఈమేరకు సెట్ రాజ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గ్రూప్ ఫోక్ డాన్స్ మొదటి స్థానం ,గ్రూపు ఫోక్ సింగింగ్ మొదటి స్థానం, చిత్రలేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు .ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలాపురం ఎంపీ జి. హరీష్ మాధూర్ గారు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ .రామకృష్ణ విద్యార్థులను అభినందిస్తూ కళాశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని ఇదే ఉత్సాహంతో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కూడా మొదటి స్థానంలో బహుమతిని సాధించాలని విద్యార్థులు ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై. పద్మజ , డాక్టర్ ఎన్వి.రమణ ,డాక్టర్ ఎన్ .లక్ష్మి ఎస్కే. బేగం , డాక్టర్ కె.శ్రీదేవి గ బి. రవికుమార్ ,కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. సుజాత ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అనధికార లేఔట్లో ప్లాట్లు కొని మోసపోవద్దు.

## పురపాలక సంఘ కమిషనర్ రాజు.



**రామచంద్రపురం, నవంబర్ 12 (శ్రీచక్ర):** రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేని అనధికార లేఔట్లో ప్లాట్లు కొని మోసపోవద్దని మున్సిపల్ కమిషనర్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. రామచంద్రపురం పురపాలక సంఘ పరిధిలో కాకినాడ రోడ్ నందు సర్వే నం.329/పి లో దాదాపు 1 ఎకరం భూమిని ఎటువంటి లే-అవుట్ అనుమతులు లేకుండా అనధికారకంగా ఫ్లాట్లు విభజిస్తూ రాళ్ళు పాతుచున్నారని తెలిసి, తేది.బుదవారం మధ్యాహ్న సమయంలో మున్సిపల్ కార్యాలయము నుండి పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఫ్లాటులో రాళ్ళను , రోడ్డు మార్కింగ్ రాళ్ళను తొలగించారు. అనధికార లే-అవుట్ యజమానికి లే-అవుట్ అనుమతులు తీసుకున్న తరువాత మాత్రమే ఫ్లాట్లను విభజించి అమ్మకం చేయవలసినదిగా హెచ్చరించారు. అలాగే కొనుగోలు చేసిన కొనుగోలు దారులకి ఎప్పటికీ మున్సిపల్ కార్యాలయము నుండి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.కావున అనధికార లే-అవుట్లో ఫ్లాట్లు కొనుగోలు చేయవద్దని , అధికారికంగా ప్రభుత్వం నుండి అనుమతి పొందిన లే-అవుట్ లో మాత్రమే స్థలములు కొనుగోలు చేయాలని పురపాలకసంఘ పరిధిలో ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు.

# 16న తాలూకా శెట్టి బలిజ కార్తీక వన సమారాధన.



**రామచంద్రపురం,నవంబర్ 12( శ్రీచక్ర):** రామచంద్రపురం నియోజకవర్గ తాలూకా శెట్టిబలిజ సంఘం సభ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమం తాళ్లపొలం గ్రామంలో కట్టా త్రిమూర్తులు లేఅవుట్లో నిర్వహించనున్నట్లు నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు తాళ్ల పొలంలో సంఘ అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని రామచంద్రపురం, కే గంగవరం, కాజులూరు మండలాల్లోని 77 పంచాయితీల్లో ను, రామచంద్రపురం పట్టణంలోని 28 వార్డుల్లోను ఉన్న తాలూకా శెట్టిబలిజ సంఘం సభ్యులందరికీ సంఘ అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనాలకు విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో తాళ్లపొలం గ్రామ సర్పంచ్ కట్టా గోవిందు, నాయకులు మేడిశెట్టి ఇజ్రాయేల్, టేకుమూడి సత్యనారాయణ, వల్లు శివ కడలి రాంపండు, పెంకే సత్యనారాయణ, ఎల్లమిల్లి రాంబాబు,మేడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తంగిరాల అశోక్ రెడ్డి ని సన్మానించిన బిజెపి నాయకులు...

## బిజెపి పార్టీ అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తా!



**మార్కాపురం. నవంబర్ 12 శ్రీ చక్ర:** మార్కాపురం నియోజకవర్గ నూతన ఇన్చార్జిగా నియమితులైన తంగిరాల అశోక్ రెడ్డినిపట్టణంలోని బిజెపి కార్యాలయం నందు బుధువారం న పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో దుశ్యాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా బిజెపి నూతన నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు..పట్టణ అధ్యక్షుడు పాదార్తి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పివికృష్ణారావు,షేక్షబానా,మద్దెలలక్ష్మి,చిన్నయ్య,కడియంరామయ్య,సతీష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

## డివైఇఓ రామన్న దొర




**జీలుగుమిల్లి నవంబర్ 12 (శ్రీ చక్ర):** మార్చి లో జరగనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పన కు కృషి చేస్తున్నట్లు డివైఇఓ ఎమ్.రామన్న దొర తెలిపారు.బుధవారం మండలం లో ఏర్పాటు చేసిన జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను ఏ సి ఆర్. ఆషా తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు పూర్తి స్థాయి లో సదుపాయాలు కల్పించేందుకు వీలుగా పరీక్ష కేంద్రాలను స్వయంగా సందర్శిస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో సదుపాయాలు ఉంటేనే పరీక్ష కేంద్రానికి అనుమతి ఇస్తామన్నారు.ఆయన తో పాటు విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. ఆషా,ఎంఇఓ లు కె.శ్రీనివాస్, బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు టి.చంద్రావతి,శ్రీ పాద.రామక్రిష్ణ,ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# ఇంటి స్థల ఆక్రమణ పై అధికారులు కు బాధితుడు ఫిర్యాదు

## స్పందించిన రెవెన్యూ,పోలీసు అధికారులు



**కోట నవంబర్ 12 (శ్రీ చక్ర):** కోట మండలం గూడలి గ్రామ పంచాయితీలోని అరుంధతి వాడలో బుధవారం ఆరూరు ప్రభాకర్,వెంకటరమణమ్మ దంపతులకు చెందిన ఇంటి రహదారి ని ప్రక్కనే నివాసం ఉంటున్న కొంతమంది కబ్జాదారులు ఇంటిలోకి పోనీయకుండా ఫెన్సింగ్ రాళ్లు నాటి గృహనిర్బంధం చేశారు. దీనితో ఆరూరు.ప్రభాకర్ కుటుంబ సభ్యులు,స్థానికులు రెవిన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా తక్షణమే కోట తాహాసిల్దారు కటారి.జయ జయ రావు ఆదేశాల మేరకు అధికారులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని రెవిన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా పెన్షన్ నాటిన స్థలము గ్రామ కంఠం అని నిర్ధారించడం జరిగింది.అనంతరం కబ్జాదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు.అయితే కొన్ని సంవత్సరాలనుండి ప్రభుత్వ గ్రామ కంట భూమిని స్థానికంగా ఉన్న కొంతమంది దారికి వాడుకుంటూ ఉండగా ఈ మధ్య స్థానికంగా ఉన్న ఓ కబ్జాదారు సుమారు మూడు గృహాలకు కాలిబాట లేకుండా చేసి పెన్సింగ్ రాళ్లు నాటారు.దీనితో ట్రైనింగ్ ఎస్సై నిఖిల్,కానిస్టేబుల్ అనీల్,విఆర్ఓ సుబ్రమణ్యం,పంచాయితీ కార్యదర్శి కీర్తన,వి ఆర్ ఏ లు పెన్సింగ్ రాళ్ళను తొలగించారు.

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!











న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.

2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# కొత్తపట్నం పంచాయతీ రైతులకు యూరియా,కార్డులు పంపిణీ



**కోట నవంబర్ 12 (శ్రీ చక్ర) :** కోట మండలంలో వాకాడు ఏ ఎమ్ సీ చైర్మన్ మర్రి. ప్రమీల ఆధ్వర్యంలో కొత్తపట్నం పంచాయతీ,గోవిందపల్లి రైతు భరోసా కేంద్రం నుండి యూరియా పంపిణీ చేశారు.గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ సహకారంతో ఏఎంసి చైర్మన్ మర్రి. ప్రమీల మాట్లాడుతూ సబ్సిడీ రేటుకు యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.భూమి కలిగి వరి పంట సాగు చేసే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వము పారదర్శకంగా తగిన మోతాదులో యూరియా పంపిణీచేయబడుతుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు. మురళి తెలిపారు.యూరియా కొరకు ఈ కార్డులు తప్పనిసరిగా ఉపయోగించి యూరియా బస్తాలు పొందువచ్చని మర్రి.ప్రమీల తెలిపారు.కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్ గారు,ఎంపీటీసీ దారా సురేష్,కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి,పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇనమాల అనొక్, గూడూరు టిఎన్టియుసి అధ్యక్షులు చెంగల్ రావు,చల్లా సురేష్,కోట మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ కావాలి. చిరంజీవి,గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు,అగ్రికల్చర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.86.31 కోట్లు క్లెయిమ్ చేయని నిధులు

'మీ డబ్బు - మీ హక్కు' అవగాహన కార్యక్రమం

**తిరుపతి,నవంబర్ 12(శ్రీచక్ర):** లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును తిరిగి పొందే అవకాశం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కల్పించింది.ఇందుకోసం 'మీ డబ్బు-మీ హక్కు' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఈ నెల 14 వ తేదీన తిరుచానూరు నందు గల ఇండియన్ బ్యాంకు నందు నిర్వహించడం జరుగుతుంది.జిల్లాలో ఇలాంటి 5,14,468 ఖాతాల్లో మొత్తం రూ.86.31 కోట్లు క్లెయిమ్ చేయని నిధులుగా ఉన్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ గుంటూరు రవి కుమార్ తెలిపారు. వీటిలో వ్యక్తిగత ఖాతాల్లో రూ.60.20 కోట్లు, వివిధ సంస్థలకు చెందిన 30,400 ఖాతాల్లో రూ.20.83 కోట్లు, అలాగే కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ శాఖల 5,764 ఖాతాల్లో రూ.5.28 కోట్ల నిల్వలు ఉన్నాయని వివరించారు.ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు,లేదా నామినీ వివరాలు తప్పుగా ఉండటం వంటి కారణాలతో ఈ ఖాతాలు నిర్జీవంగా మారాయి. పదేళ్లకుపైగా లావాదేవీలు లేని ఖాతాల్లోని సొమ్మును తిరిగి ఇచ్చే ప్రక్రియను ఆర్బీఐ ప్రత్యేకంగా ప్రారంభించింది.ఖాతాదారులు లేదా వారి నామినీలు తమ సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించి, సరైన ధ్రువపత్రాలు సమర్పించి, ఈ%-%కేవైసీ పూర్తి చేయాలి. తద్వారా క్లెయిమ్ చేయని నిధులను తిరిగి పొందవచ్చని లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు.ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని,సొమ్మును తిరిగి పొందాలని జిల్లా లీడ్ బ్యాంక్ అధికారీ తెలిపారు

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్ధాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్ధాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే మందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

## పల్లీలు తింటే మతిమరుపు కూడా తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు,వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగాఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం. అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

**ఇన్ఫోగ్రాఫిక్‌ప్రొటీన్ల నిధులు**

నాణ్యమైన ప్రోటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

**గుండెకు అండగా**

పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.

**అల్జీమర్స్‌నూ తగ్గించగలవు**

పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెం-వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

**చర్మానికీ మేలు**

పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.మంచి చిరుతిండి పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర%ౌ% ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్న సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

## ఏఐని నమ్ముకుంటే మన తెలివి తెల్లారిపోయినట్టే




చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అంతటా పోటీ వాతావరణమే. ఈ పోటీ ఇప్పటివరకు మనుషుల మధ్యే! కానీ, భవిష్యత్తులో మన పోటీదారు ఎవరో తెలుసా? ఇప్పుడు మనం వాడేందుకు ఎంతగానో ఇష్టపడే ఏఐ. అవును.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మన తెలివిని తెల్లారిపోయేలా చేస్తున్నది. మనల్ని బద్ధకస్తుల్ని చేసేస్తున్నది. ఎంతలా అంటే.. మన గురించి మనం చెప్పుకోవడం మానేసి.. ఏఐని చెప్పమనే స్థితికి వచ్చేశాం. అందుకే.. తాజాగా కొన్ని కంపెనీలు ఓ ట్విస్ట్ ఇస్తూ ప్రకటనలు జారీ చేశాయి. ఏఐతో క్రియేట్ చేసిన రెజ్యూమెలను నమ్మేంత పిచ్చోళ్లం కాదంటున్నాయి.అలా జెనరేట్ చేస్తే రిజెక్ట్ చేస్తామని కుండబద్దలు కొడుతున్నాయి. ఎందుకిలా అంటే.. "టెల్ అజ్ అబౌట్ యువర్ సెల్ఫ్?' అని అడిగితే.. మీరు చెబుతారా? ఏఐ వచ్చి చెబుతుందా?' అని అభ్యర్థుల్ని ప్రశ్నిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్.. లాంటి రంగాల్లో ఈ రకమైన ఏఐ రెజ్యూమెల వడపోత పక్కాగా అమలు చేస్తున్నాయి కంపెనీలు.తమ స్కిల్స్‌ని అభ్యర్థులు స్వయంగా రాసినట్టుగా అనిపిస్తే మాత్రమే ఆ రెజ్యూమెలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏఐ టూల్స్‌తో డెవలప్ చేసినవి బుట్టదాఖలు చేస్తున్నాయి. కొన్ని సర్వేల ప్రకారం ఏఐ టూల్స్ వాడి రెజ్యూమెలు రాస్తున్నవారి శాతం పెరుగుతున్నదట. అమెరికాలో 28 శాతం మంది ఏఐని విరివిగా వాడుతున్నారట. జెనరేషన్ 'జెడ్' ఏఐ టూల్స్ వాడకంలో ముందు వరుసలో నిలుస్తున్నది.ఈ నేపథ్యంలో వ్యక్తిగత విషయాలను వెల్లడించడానికి కూడా ఏఐపై ఆధారపడుతున్న వాళ్లలో ఏపాటి స్కిల్స్ ఉంటాయో అన్న అనుమానం కొద్దీ.. కంపెనీలు కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఏది ఏమైనా.. కెరీర్‌కి కీలకమైన రెజ్యూమెను క్రియేట్ చేయడంలో ఏఐ సాయం తీసుకున్నప్పటికీ చివరగా.. మీరే క్షుణ్నంగా రీరైట్ చేసుకుని స్పష్టంగా, సెన్సిబుల్‌గా ఉండేలా జాగ్రత్తపడటం అవసరం!

## ప్యాకెట్ పాలను ఎక్కువ సేపు మరిగిస్తే జరిగేది ఇదే



ఇంటర్నెట్ డెస్క్: పాలను చాలా మంది ఇష్టంగా తాగుతారు. ఒకప్పుడు నేరుగా గెదేలు, ఆవులు ఉన్న వారింటికి వెళ్లి పాలు తెచ్చుకునే వారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గ్రామాల్లోకి సైతం పాల ప్యాకెట్లు వచ్చాయి. ఇక పట్టణాలు, నగరాల విషయానికి వస్తే చెప్పనవసరం లేదు. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ప్యాకెట్ పాలు పటిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి ప్యాకెట్ పాలను ఎంత సేపు మరిగించాలో మీకు తెలుసా. ఎక్కువ సేపు మరిగిస్తే జరిగే అనర్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలలో అనేక పోషకాలు..**

పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని మనకు తెలుసు. ఇందులో ఉండే క్యాల్షియం మన ఎముకలను దృఢంగా చేస్తుంది. అందుకే చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రతిరోజూ ఒక గ్లాసు చొప్పున కుటుంబసభ్యులు ఇస్తుంటారు. దీంట్లో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ప్యాకెట్ పాలు వాడే వారు వాటిని ఎక్కువ సేపు మరిగించకూడదని డైటీషియన్లు చెప్తున్నారు. అలా మరిగించడం వల్ల వాటిలోని పోషకాలు, విటమిన్లు నశిస్తాయని చెప్తున్నారు.

**ఎక్కువ సేపు మరిగిస్తే ఏం జరుగుతుంది?**

పాలను ప్యాక్ చేయడానికి ముందు పాశ్చరైజ్ చేస్తారు. అంటే 71డిగ్రీల సెల్సియస్ వద్ద వాటిని వేడి చేసి మళ్లీ సున్నా డిగ్రీల వద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత వాటిని ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు. దీని వల్ల వివిధ రకాల అనారోగ్యాలు, వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా చనిపోతుంది. ఈ విధానంలో మైక్రో ఆర్గానిజంల సంఖ్య గణనీయంగా తగ్గించి పాలను వాడుకునేందుకు అనువుగా మారుస్తారు. ఇలాంటి పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్లు 71డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేసి చల్లబరిచిన పాలను మళ్లీ మనం అతిగా వేడి చేస్తే అందులోని పోషక విలువలు దెబ్బతింటాయని నిపుణులు చెప్తున్నారు.

**ఐదు నిమిషాలకు మించి వద్దు..**

అందుకే ప్యాకెట్ పాలను వాడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాలు పొయ్యి మీద పెట్టి ఇతరత్రా పనులు చేయవద్దు. అక్కడే ఉండి ఐదు నిమిషాలపాటు వేడి చేస్తే సరిపోతుంది. ఐదు నిమిషాలకు మించి వాటిని వేడి చేయవద్దు. అంతేకాకుండా ఏ రోజు ప్యాకెట్ పాలను ఆ రోజే వాడుకోవడం మంచిది.

## గతంలో పేర్లు మార్చుకున్న దేశాలివే



ఇండియా పేరు మారబోతున్నదా? మన దేశాన్ని కేవలం భారత్ అని మాత్రమే పిలవాలా? ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఊహాగానాలు దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అసలు ఒక దేశం పేరును అంత సులువుగా మార్చేయొచ్చా? గతంలో ఏ దేశాలైనా తమ పేర్లను మార్చుకున్నాయా? వంటి వివరాలను ఇప్పుడు చూద్దాం..

**తుర్కియే**

ఈమధ్యకాలంలో పేరు మార్చుకున్న దేశం తుర్కియే. 2022లో ఐక్యరాజ్యసమితి ఆమోదంతో టర్కీ అని ఉన్న తమ దేశం పేరును తుర్కియేగా మార్చుకుంది. ఇలా పేరు మార్చుకోవడం వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. టర్కీ అంటే ఫెయిల్యూర్, మూరు?డు, సిల్లీఫెలో అని ఇంగ్లిష్‌లో అర్థం వస్తుంది. దీంతో తక్కువ చేసేలా ఉన్న పేరును మార్చుకోవాలని భావించారు. దీంతో తుర్కుల సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికత, విలువలకు అద్దంపట్టేలా ఉన్న తుర్కియే పేరును ఖరారు చేసుకున్నారు.

**శ్రీలంక**

మన పొరుగున ఉన్న శ్రీలంక దేశానికి కూడా గతంలో చాలా పేర్లు ఉండేవి. విజయ అనే రాజు పాలించినపన్పుడు ఆ దేశాన్ని తంబపన్నీ అని పిలిచేవారు. దీన్నే రామాయణంలో లంక అని పేర్కొన్నారు. తమిళులు ఈలం అని పిలిచేవారు. ఇలా ఎన్ని పేర్లు ఉన్నప్పటికీ క్రీ.శ.993 తర్వాత కోలా వంశస్థుల పాలనలో ముమ్మిడి కోలమండలంగా ప్రాచుర్యం పొందింది. గ్రీక్ భౌగోళిక శాస్త్రవేత్తలు టాప్రోబానా అని.. పర్షియన్లు, అరబ్‌లు సారాందాబ్ అని పిలిచేవారు. అయితే 1505లో పోర్చుగీస్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం వాళ్లు సీలోన్ అని పేరు పెట్టారు. ఆ తర్వాత బ్రిటీషర్స్ కూడా అదే పేరును కంటిన్యూ చేశారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుంచి బయటపడిన తర్వాత 1972లో సీలోన్ అనే పేరును శ్రీలంకగా మార్చుకున్నారు.

**మయన్మార్‌జి**

మన దేశానికి పక్కనే ఉన్న మయన్మార్‌ను గతంలో బర్మా అని పిలిచేవారు. ఇక్కడి బర్మన్ ప్రజలు మాట్లాడే భాషను బర్మీస్/మైన్మ/బామ అని అంటారు. దీంతో ఆ దేశాన్ని బర్మా అని పిలిచేవారు. అయితే ప్రజాస్వామ్య పాలనను అణిచివేసిన అనంతరం ఒక ఏడాది తర్వాత అంటే.. 1989లో మిలటరీ లీడర్లు హఠాత్తుగా బర్మా పేరును మయన్మార్‌గా మార్చేశారు.

**చెకియాజి**

చెకియా కంటే చెక్ రిపబ్లిక్ అంటేనే చాలామందికి తెలుసు. ఈ దేశాన్ని మొదట్లో బోహెమియా అని పిలిచేవారు. ఈ దేశానికి అప్పట్లో స్లావిక్ తెగ నాయకుడు చెక్ వచ్చి స్థిరపడ్డారు. ఈ తెగ వాళ్లు మాట్లాడే భాషను కూడా చెక్ అనే పిలిచేవారు. అయితే 1918లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

# అనంత వ్రతం.. అద్భుత ఫలప్రదం



అనంతుడిపై అత్యంత సుందరంగా పవళించి.. అనంత విశ్వాలనూ కాపుకాసే దేవుడు అనంత పద్మనాభుడు. స్వామి రూపంలో స్థితి మాత్రమే గోచరించదు. సృష్టికర్తతోపాటు, లయకారుడి తత్వాలూ స్వామి చిత్తరువులో దర్శనమిస్తాయి. అంటే సృష్టి, స్థితి, లయ తత్వాలకు ప్రతిబింబం స్వామి. పన్నగ శయనుడికి కావేరీ తీరం అచ్చొచ్చిందేమో! ఈ నదీమతల్లి తటిపై ఆది (శ్రీరంగపట్నం), మధ్య (శివసముద్రం), అంత్య (శ్రీరంగం) రంగాల్లో కొలువుదీరి భక్తుల హృదయాంతరంగాల్లో నయన మనోహరుడిగా పేరొందాడు.కావేటి రంగడు మన తెలుగు రాష్ట్రాల్లో రంగనాథుడిగా పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో వెలిసి నిత్యపూజలు అందుకుంటున్నాడు. ఆ స్వామి సేవలో తరించే అవకాశం కల్పిస్తుంది 'అనంత పద్మనాభ వ్రతం'. భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. కష్టాలు తీరిపోవాలని, కోరికలు నెరవేరాలని ఈ వ్రతం నిర్వహిస్తారు. అరణ్యవాసంలో ఉన్న పాండవులు.. శ్రీకృష్ణుని సలహా మేరకు అనంత పద్మనాభ వ్రతం చేశారని పురాణ కథనం. ఆధ్యాత్మిక సాధనకు, ధర్మకామ్య సిద్ధికి అనంత వ్రతం ఉత్తమ సాధనంగా చెబుతారు.పద్మనాభుడి అర్చనలో మహావిష్ణువు పానుపు అయిన అనంతుడిని ఆరాధిస్తారు. వ్రతం విధివిధానాలు భవిష్యోత్తర పురాణంలో వివరించారు. పిండితోగానీ, దర్భలతోగానీ ఏడు పడగల సర్పాన్ని తయారుచేసి అష్టదళ పద్మమంటపంపై గానీ, కలశంపై గానీ అనంతస్వామిని ప్రతిష్ఠించి షోడశోపచార పూజలు నిర్వర్తిస్తారు. కలశంలో పవిత్ర జలాలలో యమునా నదిని ఆవాహన చేసి వ్రతం కొనసాగిస్తారు. పూజలో భాగంగా 14 ముడులు కలిగిన ఎర్రని తోరాలను స్వామి దగ్గర ఉంచుతారు. తోరాలలోని 14 ముడులు ఒక్కో దేవతకు సంకేతంగా చెబుతారు.దిక్పాలకులు, రవి, వరుణుడు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, యముడు, బ్రహ్మ, చంద్రుడు, జీవుడు, శివుడు, వాయువు, అశ్విని దేవతల సాక్షిగా వ్రతాన్ని ఆచరిస్తున్నామని ఈ ముడుల ద్వారా తెలియజేస్తారు. వ్రత పరిసమాప్తి తర్వాత వాటిని దంపతులు తమ చేతులకు ధరిస్తారు. ఈ వ్రతాన్ని పాలీ చతుర్దశి వ్రతం అనీ, కదళీ వ్రతం అనీ పిలుస్తారు. ఒకసారి వ్రత దీక్షను స్వీకరించిన దంపతులు ఏటా తప్పకుండా ఆచరించాల్సి ఉంటుంది. కుదరని పక్షంలో ఎవరైనా వ్రతంలో ఉంచిన తోరాలనైనా తప్పనిసరిగా ధరించాలని పెద్దలు చెబుతారు. పౌర్ణమితో కూడుకున్న చతుర్దశి అయితే అనంత వ్రతానికి మరింత శ్రేష్ఠమని పెద్దల మాట.

## డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్స్




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం ఘటనపై స్పందించిన ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లపై హత్యాయత్నం ఎందుకు జరగడం లేదని ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అయితే ఆదివారం ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ వెలుపల కాల్పులు జరగడంతో రెండో హత్యాయత్నంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎఫ్‌బీఐ పేర్కొంది. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్, పలు ఏజెన్సీలు ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిపాయి.డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన ఘోరమైన దాడి తర్వాత ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆశ్చర్యకరమైన రియాక్షన్ ఇచ్చారు. డొనాల్డ్ ట్రంప్‌పై పదే పదే దాడి జరుగుతుండగా, కమలా హారిస్, జో బిడెన్‌పై దాడి చేయడానికి ఎవరూ ప్రయత్నించడం లేదని మస్క్ అన్నారు. మస్క్ ఈ వ్యాఖ్యపై వివాదం రేగుతోంది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్నారని అనేక కామెంట్లు వస్తున్నాయి. ట్రంప్ విషయంలో మస్క్ తరచుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారని అంటున్నారు. మస్క్ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. దీనిపై పలువురు ట్రంప్ మద్దతుదారులు ఆయనకు అనుకూలంగా పోస్ట్‌లు చేస్తుండగా, మరికొంత మంది మాత్రం విమర్శిస్తున్నారు.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్, ట్రంప్ బయలుదేరే ప్రాంతానికి చాలా దగ్గరగా పొదల్లో అధికారులు 47 రైఫిల్‌ను కూడా కనుగొన్నారని చెప్పారు. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ గోల్ఫ్ కోర్స్‌లో కాల్పులు జరిగాయి. అక్కడి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం పొదల్లో %ూఖ%-47 కనుగొనబడిందని పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో ఎన్నికల ర్యాలీలో కాల్పులు జరిపిన రెండు నెలల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ హత్యాయత్నం జరిగింది. అప్పుడు ట్రంప్ కుడి చెవికి స్వల్ప గాయమైంది. దాడి చేసిన వ్యక్తిని భద్రతా సిబ్బంది వెంటనే కాల్చిచంపారు.

**రియాక్షన్స్‌జి**

అయితే ఇప్పుడు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అనుమానిత దాడి చేసిన వ్యక్తిని ర్యాన్ రూత్‌గా గుర్తించారు. షూటింగ్ తర్వాత ర్యాన్ రూత్ పొదల్లో దాక్కున్నాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరపడంతో అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం అనుమానిత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, డెమొక్రాటిక్ ప్రత్యర్థి వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ కూడా స్పందించారు. ఇద్దరికీ ఈ అంశం గురించి వివరించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ఆ క్రమంలో మన దేశంలో ఎలాంటి రాజకీయ హింస లేదా హింసకు ఆస్కారం లేదని పేర్కొన్నారు. ట్రంప్ క్షేమంగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## డొనాల్డ్ ట్రంప్‌పై మళ్లీ కాల్పులు ఆయన స్పందన ఇదే



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై ఇటీవల ఫిలిడెల్ఫియాలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనను మరచిపోకముందే మరో హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఫ్లోరిడాలోని వెస్ట్ ఫామ్ బీచ్ ప్రాంతంలో ఉన్న ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్ సమీపంలో కాల్పుల ఘటన సంచలనం సృష్టించింది.

**ఘటనపైజి**

ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలు) ఈ కాల్పులు జరిగినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ విభాగం తెలిపింది. అయితే, ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొనే ఈ కాల్పులు జరిగాయా.. లేదా.. అన్నదానిపై స్పష్టత లేదని పేర్కొంది. మరోవైపు ట్రంప్ ప్రచార బృందం కూడా కాల్పుల ఘటనపై ప్రకటన చేసింది. "ట్రంప్ సురక్షితంగానే ఉన్నారు. ఇంతకుమించి ఇప్పుడేం చెప్పలేం" అని ప్రచారం బృందం అధికారిక ప్రతినిధి స్టీవెన్ వెల్లడించారు.ఈ ఘటనపై స్పందించిన ట్రంప్ తాను క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. తన చుట్టూ తుపాకీ శబ్దాలు వినిపించాయన్నారు. కానీ ఎన్నికల ప్రచారం నుంచి తనను ఎవరూ ఆపలేరని అన్నారు. ఎప్పటికీ లొంగిపోనని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే జులైలో జరిగిన కాల్పుల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ జరగడం చర్చనీయాంశంగా మారింది. గోల్ఫ్ క్లబ్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అతని పేరు ర్యాన్ వెస్లీ రోత్ అని, ఘటనా స్థలంలో పొదల్లో ఏకే 47 దొరికిందన్నారు. అదే సమయంలో సీక్రెట్ సర్వీస్ కూడా ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించింది.ఈ కేసుకు సంబంధించిన సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో పేలిన బుల్లెట్లు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ కోర్స్‌లో సీక్రెట్ సర్వీస్ అనుమానాస్పద వ్యక్తిని గుర్తించినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దీని తర్వాత ఏజెంట్లు అక్కడి తుపాకీ బారెల్‌ను పోలి ఉండటం చూసి, వారు కాల్పులు జరిపారు.

**హింసకు తావు లేద**

అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి కమలా హారిస్ కూడా ఈ ఘటనను ఖండించారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఉన్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ దగ్గర కాల్పులు జరిగినట్లు నాకు సమాచారం అందిందని ఆమె అన్నారు."హింసకు అమెరికాలో చోటు లేదు. ట్రంప్ సురక్షితంగా ఉన్నారని తెలిసి సంతోషంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లకు తెలియజేశామని వైట్‌హౌస్ తెలిపింది.


**ట్రంప్ టార్గెట్**

అంతకుముందు జులై 14న పెన్సిల్వేనియాలో ట్రంప్ ర్యాలీ సందర్భంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. దాడి చేసిన వ్యక్తిని 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. అతను దాడి జరిగిన కొద్దిసేపటికే సీక్రెట్ సర్వీస్ స్నిపర్‌లచే చంపబడ్డాడు. దాడి నుంచి ట్రంప్ తృటిలో తప్పించుకోగా, చెవికి బుల్లెట్ గాయం తగిలింది.

## మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా



కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పు ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైనప్పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సిండ్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో



వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్ **1.2** ఎంజీ ఉండాలి. అలా కాకుండా 1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

**2.** మెంబ్రనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

**3.** ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

**4.** ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

**5.** అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

**6.** ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

**అందుబాటులోని చికిత్సలు..**


వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.

# 2024లో మల్టీబ్యాగర్లుగా మారిన 7 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 50 లోపే



సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు ఏకంగా 354 శాతం రిటర్నులు అందించింది. ప్రస్తుతం షేరు ధర రూ. 35 గా ఉంది. గత 6 నెలల్లోనే 628 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,810 కోట్లుగా ఉంది.?సన్ షైన్ క్యాపిటల్ - స్టాక్ జనవరి నుంచి ఇప్పటివరకు 227 శాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ ధర రూ. 4 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 400 కోట్లుగా ఉంది.హిందుస్తాన్ మోటార్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 140 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు దర రూ. 38 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 804 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 48.60 గా ఉంది.విపుల్ ఎఐజూబశ్రీఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు 137 శాతం లాభాలు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 41 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 491 కోట్లుగా ఉంది.పాలిటెక్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 112 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 12 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 315 కోట్లుగా ఉంది.?పీవీపీ వెంచర్స్ -ఈ స్టాక్ 2024 లో 102 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 29 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 740 కోట్లుగా ఉంది.విన్ ట్రాన్ ఇన్ఫర్మాటిక్స్ - ఈ స్టాక్ ఈ ఏడాది 101 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 30 ధర వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 235 కోట్లుగా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్స్ రికమండేషన్ కాదు. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు.

# రానున్న రోజుల్లో 36 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 5 మిడ్ క్యాప్ స్టాక్స్



విభిన్న రంగాలకు చెందిన ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 36 శాతానికిపైగా రిటర్నులు అందించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలు కింది కథనంలో..ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 37 శాతం వరకు వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటి పనితీరు గత నెలతో పోల్చితే మెరుగుపడినట్లు తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన ఈ స్టాక్స్ కు సంబందించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిగేట్ వే దిస్ట్రిపార్ట్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 36.5 శాతం వరకు పెరగవచ్చని 13 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.9 శాతం రిటర్నులు అందించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5,199 కోట్లుగా ఉంది. ఇది లాజిస్టిక్ కంపెనీ. ముంబై కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం షేరు ధర రూ. 108 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 121 గా ఉంది.యూటీఐ ఏఎంసీఈ స్టాక్ రాబోయే రోజుల్లో 27.2 శాతం వరకు వృద్ధి చెందే అవకాశం ఉందని 12 మంది అనలిస్టులు అంచనా వేస్తున్నారు. దీనికి హెూల్డ్ రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 37.4 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 11,408 కోట్లుగా ఉంది. ఇది మ్యూచువల్ ఫండ్ కంపెనీ. ప్రస్తుతం షేరు ధర రూ. 921 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 651 గా ఉంది.గ్రీన్ లామ్ ఇండస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 24.8 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 10 మంది అనలిస్టులు భావిస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.4 శాతం లాభాలు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 6,843 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ అలంకరణ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రస్తుతం షేరు ధర రూ. 584 వద్ద ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 637 గా ఉంది.కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 22.5 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ముగ్గురు అనలిస్టులు అంచనా వేస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 161.9 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 15,989 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ ఇంజిన్లు, జెన్ సెట్లు, పంపు సెట్లు, ఇతర విడి భాగాల తయారీలో నిగమ్నమై ఉంది. ప్రస్తుతం షేరు ధర రూ. 1,354 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,365 గా ఉంది.సంబంధిత వార్తలు గతేడాది అక్షయ తృతీయ నుంచి ఈ అక్షయ తృతీయ వరకు మల్టీబ్యాగర్ రిటర్నులు ఇచ్చిన గోల్డ్ స్టాక్స్..అదిరిపోయే లాభాలు ఇచ్చిన టాటా స్టీల్ మద్దతు గల పెన్నీ స్టాక్.. 2024లోనే 148 శాతం రిటర్నులు.. ఒక్క వారంలోనే 15 నుంచి 80 శాతం వరకు పెరిగిన 8 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 5 లోపే..ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 15.9 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఇద్దరు అనలిస్టులు భావిస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 15.6 శాతం రిటర్నులు ఇచ్చింది కంపెనీ మార్కెట్ విలువ రూ. 7,822 కోట్లుగా ఉంది. షేరు ధర ప్రస్తుతం రూ. 837 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 837 గా ఉంది.గమనిక: ఇది కేవలం విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. ఎకనామిక్ టైమ్స్ స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని సూచించదు. స్టాక్స్ లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు ఏమౌతుందో తెలుసా..? ఆధార్ క్లోజ్ చేయవచ్చా.




బ్యాంకుకు వెళ్లాలన్నా, రైలు టిక్కెట్టు కొనాలన్నా మనం ముందుగా చూసేది ఆధార్ కార్డు ఉందా లేదా అన్నదే. ఆధార్ కార్డ్ మన గుర్తింపుతో పాటు ముఖ్యమైన పత్రం.ఇది లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వేతర పనులు జరగడం లేదు. అయితే ఒక వ్యక్తి చనిపోతే అతని ఆధార్ కార్డును ఎవరూ దుర్వినియోగం చేయకుండా ఎలా చేయాలి. ఆధార్ కార్డును సరెండర్ చేయవచ్చా లేదా మూసివేయవచ్చా? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆధార్ కార్డ్‌పై వ్రాసిన 12 అంకెల ప్రత్యేక సంఖ్య, పేరు, చిరునామా, వేలిముద్ర వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆధార్ కార్డు గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. తద్వారా ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఆధార్ కార్డుకు ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మరణించిన వ్యక్తి ఆధార్ కార్డును సరెండర్ చేయాలా లేదా మూసివేయాలా? టాప్ వేరియంట్.. కొనేముందు ఇవి తెలుసుకోండి!ఆధార్ కార్డును జారీ చేస్తుంది. మీరు మైనర్లు, నవజాత శిశువుల కోసం కూడా ఆధార్ కార్డును తీసుకోవచ్చు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని ఆధార్ కార్డును సరెండర్ చేయడం లేదా మూసివేయడం గురించి ఇంకా ఎటువంటి నియమాలు రూపొందించబడలేదు. అంటే మీరు మీ ఆధార్ కార్డును సరెండర్ చేయలేరు లేదా రద్దు చేయలేరు.అయితే ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచడానికి ఆధార్ లాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.ఆధార్ కార్డును లాక్ చేసిన తర్వాత దానిని ఉపయోగించలేరు. ఆధార్ కార్డును ఉపయోగించాలంటే ముందుగా దాన్ని అన్‌లాక్ చేయాలి. మీ కుటుంబంలో ఎవరైనా చనిపోతే మీరు అతని ఆధార్ కార్డును లాక్ చేయవచ్చు లేదా ఆధార్ కార్డ్‌ను ఎవరూ దుర్వినియోగం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# ఎంసీఎక్స్‌లో తగ్గిన బంగారం ధర.. ఇక గోల్డ్ రేట్లు దిగొస్తాయా? నిపుణుల మాటేంటి?



బంగారం ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇవాళ ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు అర శాతం మేర దిగివచ్చాయి. మరి దేశీయంగా గోల్డ్ రేట్లు ఇక దిగివస్తాయా? వరుసగా తగ్గుదల నమోదవుతుందా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఓసారి తెలుసుకుందాం. మంగళవారం మే 21వ తేదీన దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. స్పాట్ మార్కెట్ల నుంచి తగ్గిన డిమాండ్, బలహీనమైన ప్రపంచ మార్కెట్ల సంకేతాలు ఇందుకు కారణంగా తెలుస్తోంది. మరోవైపు.. అమెరికా డాలర్ విలువ పెరగడంతో బులియన్ అనేది సేఫ్ హెవవెన్ అంచనాలను తగ్గించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ హై నుంచి దిగివచ్చాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు ఇక తగ్గుముఖం పడతాయా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు?మరోవైపు.. బుధవారం విడుదల కానున్న ఫెడరల్ రిజర్వ్ చివరి పాలసీ మీటింగ్ నిర్ణయాల కోసం పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలి కాలంలో బంగారం ధరలను పెంచే ప్రధాన కారణాలలో ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు ఒకటిగా చెప్పవచ్చు. దాంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, స్థూల ఆర్థిక అనిశ్చితులు సైతం బంగారం ధర ఈ ఏడాది రికార్డు స్థాయిలను తాకేందుకు దోహదపడ్డాయి. దేశీయ మార్కెట్లో జూన్ 5 డెలివరీలకు సంబంధించిన ఎంసీఎక్స్ గోల్డ్ ధర ఉదయం 11 గంటలకు 0.64 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.73,892గా నమోదైంది.మరి ఎంసీఎక్స్ మార్కెట్లో ధరలు తగ్గిన క్రమంలో బంగారం కొనుగోలుదారుల వ్యూహాలు ఏమిటి? నిపుణులు ఏం చెబుతున్నారు? అంటే రానున్న రోజుల్లోనూ బంగారం ధరల్లో అస్థిరత కొనసాగవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంటే మరి కొన్ని రోజుల పాటు హెచ్చుతగ్గులు కొనసాగుతాయని అర్థమవుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు సోమవారం రోజున ఔన్సుకు 2454 డాలర్ల ఆల్ టైమ్ హై నుంచి దిగివచ్చినట్లు కోటక్ సెక్యూరిటీస్ సీనియర్ మేనేజర్ కన్యాంత్ ఛైన్వాలా తెలిపారు. ఫెడ్ అధికారుల వ్యాఖ్యలు బంగారం ధరల తగ్గింపునకు కారణమైనట్లు చెప్పారు.

# జాగ్రత్త నాన్ స్టిక్ వంటసామాన్లు వాడితే డేంజర్..





ప్రస్తుతం చాలామంది ఇంట్లో ఉన్న కిచెన్లు అద్దంలా మెరుస్తున్నాయి. ఎందుకంటే కిచెన్ లో ఎక్కువగా నాన్ స్టిక్ పాత్రలే వాడుతున్నారు. ఇవి వాడటం వల్ల బౌల్స్ క్లీన్ చేయడం ఈసీ, ఫుడ్ ఆయిల్ కూడా ఆదా అవుతుంది.కానీ.. వీటి వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తేల్చి చెప్తోంది. హై టెపరేచర్ లో నాన్ స్టిక్ పై వంట చేసినప్పుడు అందులో నుంచి టాక్సిన్స్ విడుదల అవుతాయని %×జవీ=% హెచ్చరిస్తుంది.నాన్ స్టిక్ పాత్రలతో ఈ రోగాలు వస్తాయినాన్ స్టిక్ ప్యాన్ పై ఉన్న టెఫ్లాన్ కోట్టింగ్ అరిపోయినట్లైతే వాటిని వాడకూదని తాజాగా %×జవీ=% మార్గదర్శకాలు విడుదల చేసింది. నాన్?స్టిక్ పాత్రలను ఉపయోగించడం వల్ల క్యాన్సర్, సంతానోత్పత్తి, శరీర నొప్పులు, హార్మోన్లలో అసమతుల్యత, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది.మనం యూజ్ చేసే నాన్?స్టిక్ పాత్రలను పాలీ టెట్రాఫ్లోరో ఎథిలిన్(%ూఖీజు%) అనే పదార్థంతో తయారుచేస్తారు. ఈ పదార్థాన్నే టెఫ్లాన్ అని కూడా పిలుస్తారు. కార్బన్, ఫ్లోరిన్ పరమాణువులతో టెఫ్లాన్ అనే సింథటిక్ రసాయన పదార్థం తయారవుతుంది. దీన్ని అడుగు భాగాన పోతగా పోసి నాన్?స్టిక్ పాత్రలను తయారు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. ఆ విధంగా తయారుచేసిన నాన్?స్టిక్ పూతపై ఏ చిన్న గీత పడినా టెఫ్లాన్ కోటింగ్ నుంచి విష వాయువులు, డేంజర్స్ కెమికల్స్ కుక్ చేసుకునే పదార్థాల్లో కలుస్తాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ పరిశోదనలో తేలింది. ఒక్క గీత నుంచి 9,100 మైక్రోప్లాస్టిక్ రేణువులు రిలీజ్ అవుతాయని ఐసీఎంఆర్ పేర్కొంది.ప్రమాదాన్ని తగ్గించాడనికి జాగ్రత్తలు:- ఖాళీ ప్యాన్ ను ఎక్కువ సేపు వేడి చేయోద్దు. ఇలా చేస్తే టెఫ్లాన్ పూత త్వరగా కరిగిపోతుంది.- వీలైనంత తక్కువ మంటపై వంటచేసుకోవాలి. 170 డిగ్రీస్ సెల్సియస్ కంటే ఎక్కవ టెంపరేచర్ లో వేడి చేస్తే నాన్ స్టిక్ డేంజరెస్ వాయువులను విడుదల చేస్తుంది.- ఎటువంటి రసాయన పూతలు లేని గ్రానైట్ పాత్రలు, మట్టిపాత్రలు, ఫుడ్ గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్, లేని సిరామిక్ పాత్రలు వంట చేసుకోవడానికి బెస్ట్ అని ఐసీఎంఆర్ చెప్తోంది.- నాన్ స్టిక్ కోటింగ్ ను డ్యామేజ్ ( గీతలు) అయ్యేందుకు కారణమైయ్యే మెటల్ స్పూన్స్, స్టీల్ గంటెలు వాడకుండా సిలికాన్, చెక్క గరిటెలను ఉపయెగించండి.- నాన్ స్టిక్ కోటింగ్ అరిగిపోయిన ప్యాన్స్, బౌల్స్ కు బదులు కొత్త పాత్రలు వాడాలి.

# ప్రపంచాన్నే వణికిస్తున్న ఒకే ఒక చిన్న కీటకం.. డైనోసార్లకంటే భయంకరంగా




కొన్ని విషయాలు వినడానికి సింపుల్‌గా అనిపిస్తుంటాయి కానీ.. అవి మాత్రమే తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని సమస్యలు ఇతరులు చెప్తుంటే విని ఓష్..అంతేనా.. అనుకుంటాం కానీ.. వాటి బాధ ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నవారికే బాగా అర్థం అవుతుంది. ప్రజెంట్ బొద్దింకల విషయంలోనూ అదే జరుగుతోంది. చూడటానికి చిన్నగానే ఉండే ఈ కీటకాలు ఇండ్లల్లో, ఆఫీసుల్లో తిరగాడుతూ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. వాటిని పారదోలడానికి ఎంత ప్రయత్నించినా చాలామంది విఫలం అవుతున్నారు. ఎందుకిలా?శరీర నిర్మాణంలోనే ప్రత్యేకతలుప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కీటకాల్లో బొద్దింకలు ఒకటి. పరిమాణంలో చిన్నవే అయినా ఇవి అన్ని రకాల పర్యావరణ, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ మనగలుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు, సబ్బులు, వాల్ పేపర్, పెయింట్, టపాసుల జిగురు, గుడ్డ ముక్కలు, బుక్ బైడింగ్‌లు, కేబుల్ వైర్లు.. ఇలా ప్రతిదీ వీటికి ఆహారంగా ఉపయోగపడుతుంది. దీంతోపాటు బొద్దింకలు తమ శరీర నిర్మాణంలోనే ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు కలిగి ఉంటాయని చెప్తున్నారు. అందుకే ఎవరైనా బొద్దింకల పట్టుకున్నప్పటికీ ఆ సందర్భంలో అవి పట్టుకున్న కాళ్ల భాగం నుంచి తమ శరీరాన్ని తెంచేసుకొని పారిపోతాయి. తర్వాత వాటికి కొత్త కాళ్లు కూడా వస్తాయి.డైనోసార్లకంటే కంటే బలమైనవి!శత్రువుల నుంచి, ప్రకృతి వైపరీత్యాల నుంచి తమను తాము రక్షించుకునే ఈ ప్రత్యేక లక్షణాలు బొద్దింకలలో సహజంగానే ఉంటున్నాయి. కాబట్టి అవి డైనోసార్లకంటే బలవంతమైనవని, భూమిపై అణుయుద్ధం జరిగినప్పటికీ అవి మనుగడసాగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటువంటి శారీరక లక్షణాల మూలంగానే పురాతన కాలంలో గ్రహశకలాలు భూమిని ఢీకొన్నప్పుడు, డైనోసార్లు నశించాయి కానీ బొద్దింకలు మాత్రం మనుగడ సాగించాయని చెప్తున్నారు.పరిస్థితులకు అనుగుణంగా..ఎటువంటి వెదర్‌లో అయినా తట్టుకోగలిగేలా బొద్దింకలు తమ శరీరాలను కుదించుకుంటాయి. పైగా వాటి శరీరాలు చదునుగా ఉంటాయి. దీని కారణంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఈజీగా తప్పించుకోగలుగుతాయి. ఎండ, వాన, వివిధ పరిస్థితుల్లో తాకిడి, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు సంభవించినప్పుడు చాలా జంతువులు ఇబ్బంది పడుతుంటాయి. వాటికి తలదాచుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ బొద్దింకలకు ఆ ప్రాబ్లం అస్సలు ఉండదు. అవి ఏ పరిస్థితుల్లోనైనా చిన్న ఆకుచాటునో, నేల పగుళ్లలోనో ఆశ్రయం పొందుతాయి.ప్రమాదాన్ని పసిగట్టగానే..ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని పసిగట్టగానే అవి తమ శరీరాన్ని కుంచింపజేసుకుని గుండ్రంగా ముడుచుకుంటాయి. అందుకే ప్రస్తుతం విపరీతమైన చలి ప్రాంతమైన అంటార్కిటికాలో మినహా ప్రపంచ వ్యాప్తంగా బొద్దింకలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. అంటార్కిటికా వాతావరణంలో కూడా మూడు రోజులు బతికేస్తాయట. శాస్త్రవేత్తల ప్రకారం.. బొద్దింకలు 35 మిలియన్ సంవత్సరాల నుంచి ఈ భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. వీటిని శాశ్వతంగా ఎలా నివారించాలో ఇప్పటికీ పరిష్కారంలేని సమస్యగానే మిగిలిపోయింది.

# 6 నెలల్లోపే జీవిత కాల గరిష్టానికి బీఎస్ఈ.. 5 లక్షల కోట్ల డాలర్లకు ఎం-క్యాప్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం సరికొత్త రికార్డు నమోదు చేశాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.414.75 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్స్ విక్రయిస్తున్నా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది.2023 నవంబర్ 29 నాటికి బీఎస్ఈ లిస్టె కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4 లక్షల కోట్ల డాలర్ల మార్కును దాటింది. కేవలం ఆరు నెలల్లోపే బీఎస్ఈ ఎం-క్యాప్ లక్ష కోట్ల డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ ఆల్ టైం గరిష్టానికి 250 పాయింట్ల దూరంలో నిలిచింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ ఇండెక్సులు కొత్త గరిష్టాలకు దూసుకెళ్లాయి.దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు, అత్యంత సంపన్నుల (హెచ్ఎన్ఐఎన్) మద్దతుతో స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీసింది. ఈ నెలలో దలాల్ స్ట్రీట్ నుంచి రూ.28 వేల కోట్ల లోపు విలువైన స్టాక్సను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారుమెటల్, పవర్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. ఎనిమిది సెషన్లలో బీఎస్ఈలో ర్యాలీ కొనసాగింది. ఫలితంగా ఇన్వెస్టర్ల సంపద రూ.21.27 లక్షల కోట్లు పెరిగింది. గత మార్చి 13 నుంచి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.372.17 లక్షల కోట్ల నుంచి రూ.42.46 లక్షల కోట్లు పెరిగింది.మంగళవారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 73,842.96 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైంది. అంతర్గత ట్రేడింగ్‌లో 74,189.19 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి 73,762.37 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 52.63 పాయింట్లు కోల్పోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.05 పాయింట్ల లబ్ధితో 22,529.05 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ 83.31 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.

# జియో యూజర్లకు అంబానీ గుడ్‌న్యూస్ అతి తక్కువ ధరల్లోనే జియో 5జీ స్మార్ట్ ఫోన్




రిలయన్స్ జియో ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనమే. టెలికం రంగంలో దూసుకుపోతున్న జియో.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసకోబోతోంది. జియో నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుంది.5 స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ ర్యామ్‌తో వస్తుంది. అంతేకాకుండా 128జీబీ, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజీతోఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 16-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాను, 6-మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5000%పొూష్త్ర% బ్యాటరీని కలిగి ఉంటుంది. మీరు 33 ఫాస్ట్ ఛార్జర్‌ని ఉపయోగించి సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ పూర్తిగా ఛార్జ్ చేయడానికి 30 నిమిషాలు మాత్రమే పడుతుందట. 2 రోజుల వరకు ఛార్జింగ్ వస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే గురించి మాట్లాడినట్లయితే, ఇది 5.5 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. దీనిలో మీరు 4 నాణ్యతతో వీడియోలను సులభంగా చూడవచ్చు.ఇప్పుడు చాలా మంది స్మార్ట్‌ఫోన్ ఎప్పుడు లాంచ్ అవుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అధికారిక లాంచ్ తేదీ ఇంకా ప్రకటించలేదు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ స్మార్ట్‌ఫోన్ జూన్ రెండవ లేదా మూడవ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని, విడుదల తేదీని కూడా పొందవచ్చు.ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కూడా త్వరలో వెల్లడి కానుంది. అయితే ఈ ఫోన్ విడుదల సమయంలో రూ.3000 వరకు ఉండే అవకాశం కనిపిస్తోంది.

# ఆడీ నుంచి క్యూ7 బోల్డ్ ఎడిషన్ ఆవిష్కరణ..!




ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఎ ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.97.84 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆడీ క్యూ7 బోల్డ్ ఎడిషన్ కారు బ్లాక్ స్టైలింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ అండ్ రేర్‌లో బ్లాక్డ్ ఔట్ ఆడి రింగ్స్ తోపాటు గ్లాస్ బ్లాక్ ఫ్రంట్ గ్రిల్లె , బ్లాక్ విండో, ఓఆర్వీఎంస్, రూఫ్ రెయిల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉంటాయి. ఈ కారు నాలుగు ఎక్స్‌టీరియర్ రంగులు గ్లాసియర్ వైట్, మైథోస్ బ్లాక్, నవర్రా బ్లూ, సమురాయ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఈ కారు లిమిటెడ్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.ఇంకా క్యాబిన్‌లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ 19-స్పీకర్ బీ అండ్ ఓ సౌండ్ సిస్టమ్, ఫోర్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పార్క్ అసిస్ట్ ప్లస్, 360 డిగ్రీ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, అంబియెంట్ లైటింగ్ తదితర ఫీచర్లు జత చేశారు. ఈ కారు ఏడు వేర్వేరు డ్రైవ్ మోడ్స్‌లో లభిస్తుంది. 3.0 లీటర్ల టర్బో చార్జ్‌డ్ వీ6 ఇంజిన్ విత్ 48వాట్ల మైల్డ్ హైబ్రీడ్ సిస్టమ్, హైబ్రీడ్ పవర్ ట్రైన్ సెటప్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 335 బీహెచ్పీ విద్యుత్, 500 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, బ్రాండ్ ఐకానిక్ క్వాట్రో ఆల్ వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యూడీ) సిస్టమ్ ద్వారా అన్ని వీల్స్‌కు పవర్ సరఫరా చేస్తుంది.

# నేలకు జారిపడ్డ పసిడి ధర.. ఒక్కరోజే రూ.6,500 తగ్గుదల, కొనుక్కోండి

పసిడి వరుస దూకుడుకు నేడు కళ్లెం పడింది. నిన్న ఇరాన్ అధ్యక్షుడి మృతితో అకస్మాత్తుగా పెరిగిన పసిడి ధరలు నేడు తిరిగి చల్లబడ్డాయి.నేడు ధరల్లో భారీ పతనం కొనసాగటం భారతీయ పసిడి ప్రియులను సంతోషానికి గురిచేసింది. దీంతో అనేక మంది మళ్లీ రేట్లు పెరగకముందరే షాపింగ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు.22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నేడు నిన్నటితో పోల్చితే రూ.6,000 క్షీణతను నమోదు చేసింది. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు ధర.. చెన్నైలో రూ.6,860, ముంబైలో రూ.6,830, దిల్లీలో రూ.6,845, కలకత్తాలో రూ.6,830, బెంగళూరులో రూ.6,830, కేరళలో రూ.6,830, వడోదరలో రూ.6,835, జైపూరులో రూ.6,845, లక్నోలో రూ.6,845, నాశిక్ లో రూ.6,833, అయోధ్యలో రూ.6,845, బళ్లారిలో రూ.6,830, గురుగ్రాములో రూ.6,845, నోయిడాలో రూ.6,845గా కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే రూ.6,500 భారీ క్షీణతను నేడు నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రధాన నగారాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.7,484, ముంబైలో రూ.7,451, దిల్లీలో రూ.7,466, కలకత్తాలో రూ.7,451, బెంగళూరులో రూ.7,451, కేరళలో రూ.7,451, వడోదరలో రూ.7,456, జైపూరులో రూ.7,466, లక్నోలో రూ.7,466, నాశిక్ లో రూ.7,454, అయోధ్యలో రూ.7,466, బళ్లారిలో రూ.7,451, గురుగ్రాములో రూ.7,466, నోయిడాలో రూ.7,466గా ఉన్నాయి.ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6,830గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7,451 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,900 తగ్గి రూ.99,000 వద్ద కొనసాగుతోంది.

# దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది!

మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పుడు కాంత మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. పీరియాడికల్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాలో టాలీవుడ్ హల్క్ రానా కీలక పాత్ర పోషిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తుండగా.. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫెరర్ ఫిల్మ్స్ లిమిటెడ్



బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్, ప్రశాంత్ పొట్లూరి సంయుక్తంగా గ్రాండ్ గా నిర్మిస్తుండగా.. 1940-50స్ బ్యాక్ డ్రాప్ లో మూవీ రూపొందుతోంది. నవంబర్ 14న వరల్డ్ వైడ్ గా సినిమా విడుదల కానుండగా.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? అయితే కాంత సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. అదేంటంటే.. ఎవర్ గ్రీన్ మూవీ, బ్లాక్ బస్టర్ హిట్ మాయాబజార్ సినిమాకు యూజ్ చేసిన ఓ కెమెరాను ఇప్పుడు కాంత మూవీలో ఉపయోగించారట. ఆ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి వెల్లడించారు. నిజానికి అది సర్ప్రైజ్ విషయమనే చెప్పాలి. ఎందుకంటే మాయాబజార్ మూవీ విడుదలై కొన్నేళ్లు అవుతుంది. 1957లో రిలీజ్ అయ్యి సినీ ప్రియులను ఎంతగానో అలరించింది. 70 ఏళ్ల కిందట వచ్చిన ఆ సినిమా కోసం వినియోగించిన కెమెరాను ఇప్పుడు మళ్లీ ఉపయోగించడం విశేషం. దీంతో ఆ విషయం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! అయితే కాంత సినిమాకు పాత కెమెరాలను వాడాల్సిన అవసరం వచ్చిందని, అందుకే ఆ కెమెరాను వినియోగించామని రానా తెలిపారు. పాతాళ భైరవి, మాయాబజార్ సినిమాలకు వాడిన మిచెల్ కెమెరాను కాంత మూవీకి గాను వినియోగించామని వెల్లడించారు. అదే సమయంలో ఆ కెమెరా తమకు ఎలా వచ్చిందో కూడా రానా తెలిపారు. రానా తండ్రి, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు.. కొన్నేళ్ల క్రితం వాహిని స్టూడియో నుంచి మిచెల్ కెమెరాను తీసుకున్నారట. ఇప్పుడు దాన్ని రానా.. కాంత మూవీ కోసం అందుబాటులోకి తెచ్చారు. అయితే ఆ కెమెరాతో షూట్ చేసిన ఓ షాట్.. ట్రైలర్ లో కూడా యాడ్ చేశామని రానా రివీల్ చేశారు. మొత్తానికి మరో రెండు రోజుల్లో కాంత సినిమా విడుదల కానుండగా.. మిచెల్ కెమెరాతో షూట్ చేసిన సీన్స్ ఎలా ఆకట్టుకుంటాయో వేచి చూడాలి.

# అందుకే వరుస సినిమాలు చేయలేదు..



అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్. సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే. దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్టు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! నా గత చిత్రాల విషయానికి వస్తే.. నేను గడిచిన నా సినిమాల పట్ల ఇప్పటికీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను. ఒక నటిగా ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఒక సంతృప్తి అనేది ఉండాలి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, నాగచైతన్య, అల్లు అర్జున్, కార్తి, నాని, శివ కార్తికేయన్ లాంటి పెద్ద స్టార్స్ తో నటించాను. కానీ నా కెరియర్లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు అనిపిస్తోంది. ఎందుకంటే కమర్షియల్ చిత్రాలలో నటించడం వల్ల నటిగా నాకు ఎటువంటి సంతృప్తి లభించలేదు. నాలుగు డాన్స్ స్టెప్పులు వేయించి.. కొన్ని డైలాగులు చెప్పిస్తారు అంతే . ఇక అందుకే ఇకపై కమర్షియల్ సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నాను. %ూశ్రీంశీ =ముం% - స్పిరిట్ లో మెగాస్టార్.. సందీప్ ఏమన్నాడంటే? ఇప్పుడు కొన్ని కథలు వింటున్నాను. అందులో ఒకటి ఫైనలైజ్ అయింది. త్వరలోనే ఆ విషయాలను ఆ నిర్మాణ సంస్థ మీకు వెల్లడిస్తుంది అంటూ అను చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అనూ ఇమ్మాన్యుయేల్ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నేటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అను చెప్పింది బట్టి చూస్తే నిజంగానే ఈమెకు కమర్షియల్ చిత్రాలలో నటించడం ఇష్టం లేదా? లేక కమర్షియల్ చిత్రాలలో అవకాశాలు రావడం లేదా? అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది!




'పుష్ప', 'యానిమల్' లాంటి భారీ బ్లాక్‌బస్టర్ల తర్వాత, నేషనల్ క్రష్ రష్మిక మందన్న.. రూట్ మార్చి, పూర్తి స్థాయి ఫీమేల్ సెంట్రిక్ ఎమోషనల్ డ్రామా 'ది గర్ల్ ఫ్రెండ్'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. నవంబర్ 7న రిలీజైన ఈ సినిమాపై మొదటి నుంచీ ఒకటే క్వశ్చన్.. "యాక్షన్, మాస్ కాకుండా.. కేవలం ఎమోషన్‌ను నమ్ముకున్న ఈ సినిమాను ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటారా?" అనేది హాట్ టాపిక్ గా మారింది. ఫైనల్‌గా, ఆ ప్రశ్నకు బాక్సాఫీస్ నంబర్లే సమాధానం చెప్పేశాయి. 'ది గర్ల్ ఫ్రెండ్' టీమ్ అనౌన్స్ చేసిన దాని ప్రకారం, ఈ సినిమా 5 రోజుల్లోనే వరల్డ్‌వైడ్‌గా 20.4 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఇది మామూలు ఫీట్ కాదు. ముఖ్యంగా, ఒక ఫీమేల్ లీడ్ చేసిన, కంటెంట్ బేస్డ్ రొమాంటిక్ డ్రామాకు ఈ రేంజ్ నంబర్స్ రావడం చాలా సాలిడ్ విషయం. ఈ సినిమాకు మొదటి రోజు స్లో స్టార్ట్ వచ్చినా, ఆ తర్వాత పుంజుకున్న తీరు ట్రేడ్‌ను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమా సక్సెస్‌కు అసలు సిసలు ప్రూఫ్.. మండే టెస్ట్. చాలా సినిమాలు వీకెండ్ ముగిశాక సోమవారం డల్ అయిపోతాయి. కానీ 'ది గర్ల్ ఫ్రెండ్'.. సోమవారం రోజున, మొదటి రోజు కంటే ఎక్కువ కలెక్షన్లను రాబట్టింది. ఇది ప్యూర్ పాజిటివ్ మౌత్ టాక్‌తో మాత్రమే సాధ్యం. "సినిమా బాగుంది, ఎమోషన్స్‌కు కనెక్ట్ అవుతున్నాం" అని ఆడియన్స్ ఫిక్స్ అవ్వడంతో, వీక్ డేస్‌లో కూడా బుకింగ్స్ స్ట్రాంగ్‌గా నడిచాయి. మేకర్స్ వదిలిన పోస్టర్‌లో తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఇక్కడ ఫెయిల్ అవ్వలేదు అనే లైన్ చాలా డెప్త్ ఉంది. ఎందుకంటే, రష్మిక లాంటి స్టార్ హీరోయిన్.. స్టార్ హీరో పక్కన కాకుండా, కంటెంట్‌ను నమ్మి సినిమా చేయడం ఒక పెద్ద రిస్క్. ఆ రిస్క్‌కు, ఆ నమ్మకానికి తెలుగు ఆడియన్స్ సాలిడ్ హిట్‌తో సమాధానం చెప్పారు. "మంచి కంటెంట్ ఇస్తే, మేం ఆదరిస్తాం" అని మరోసారి ప్రూవ్ చేశారు. నిజానికి, 20.4 కోట్లు అనేది ఒక స్టార్ హీరో మాస్ సినిమాకు 5 రోజుల్లో వచ్చే నంబర్ కాకపోవచ్చు. కానీ, 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి జానర్‌కు, దాని బడ్జెట్‌కు ఇది చాలా సాలిడ్ అండ్ రెస్పెక్టబుల్ ఫిగర్. ముఖ్యంగా, ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమా హాఫ్ మిలియన్ డాలర్ (డాలర్స్ 500%ఖ%ం) మార్క్‌ను దాటేయడం.. ఈ వరల్డ్‌వైడ్ గ్రాస్‌కు పెద్ద బూస్ట్ ఇచ్చింది. ఓవరాల్‌గా, 'ది గర్ల్ ఫ్రెండ్' బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఇక సెకండ్ వీకెండ్ లో లెక్క ఎంతవరకు పెరుగుతుందో చూడాలి.


# శర్వానంద్ బైకర్.. ప్రెట్టీ బేబీ శాంపిల్..!



బైకర్ సినిమా నుంచి ఇదొక క్రేజీ సాంగ్ గా రాబోతుంది. ప్రెట్టీ బేబీ అంటూ హీరోయిన్ ని పొగుడుతూ హీరో పాడే పాటలా దానికి తగినట్టుగానే అదిరిపోయే స్టెప్పులు ఉండేలా ఉన్నాయి. ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ లీడ్ రోల్ లో అభిలాష్ రెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా బైకర్. ఇండియాలోనే మొదటి బైక్ రేసర్ నేపథ్యంతో వస్తున్న సినిమాగా ఈ బైకర్ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి రీసెంట్ గా ఒక టీజర్ రాగా సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. ఇక జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో వచ్చింది. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? యమహా బైక్ మీద స్టెప్పు ఇంప్రెస్.. బైకర్ సినిమా నుంచి ఇదొక క్రేజీ సాంగ్ గా రాబోతుంది. ప్రెట్టీ బేబీ అంటూ హీరోయిన్ ని పొగుడుతూ హీరో పాడే పాటలా దానికి తగినట్టుగానే అదిరిపోయే స్టెప్పులు ఉండేలా ఉన్నాయి. ముఖ్యంగా ప్రెట్టీ బేబీ ప్రోమోలో యమహా బైక్ మీద స్టెప్పు ఇంప్రెస్ చేసింది. శర్వానంద్, మాళవిక నాయర్ జోడీ ఆకట్టుకుంది. బైకర్ సినిమా మీద శర్వానంద్ చాలా కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. సినిమాకు జిబ్రాన్ మ్యూజిక్ యాడెడ్ అడ్వాంటేజ్ అవుతుంది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! అభిలాష్ ఈ సినిమాతో తెలుగు ఆడియన్స్ కి %ఖీ%1 రేసర్ స్థాయిలో బైక్ రేస్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. ఐతే ఈ జోనర్ సినిమాలు పెద్దగా రాలేదు. అందుకే శర్వానంద్ ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. అంతేకాదు సినిమా కోసం రియల్ స్టంట్స్ కూడా చేశాడని చెబుతున్నారు. డిసెంబర్ 6న రిలీజ్ లాక్ చేసిన బైకర్ నుంచి ఫస్ట్ సాంగ్ గా ప్రెట్టీ బేబీ ప్రోమో వచ్చింది. ఇక ఫుల్ సాంగ్ ని గురువారం రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. %ూశ్రీంశీ =ముం% - స్పిరిట్ లో మెగాస్టార్.. సందీప్ ఏమన్నాడంటే? శర్వానంద్ కి అర్జెంట్ గా ఒక హిట్.. యువి క్రియేషన్స్ బ్యానర్ ఈ సినిమా మీద భారీ బడ్జెట్ పెడుతున్నట్టు తెలుస్తుంది. సినిమా రషెస్ చూసే ఆడియన్స్ కి తప్పకుండా ఒక మంచి సూపర్ థ్రిల్ అందిస్తుందని చిత్ర యూనిట్ భావిస్తున్నారు. శర్వానంద్ కి అర్జెంట్ గా ఒక హిట్ కావాలి అందుకే బైకర్ కోసం చాలా కష్టపడుతున్నాడు. ఈ సినిమాలో తన లుక్, స్టైల్ అన్నీ కూడా అదిరిపోతాయని అంటున్నారు. ఈ సినిమా కోసమే సిక్స్ ప్యాక్ కూడా చేశాడు శర్వానంద్. ఈమధ్య వరుస సినిమాలు ఫెయిల్యూర్ అవ్వడంతో శర్వానంద్ ఎలాగైనా సరే బైకర్ తో హిట్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. శర్వానంద్ బైకర్ ప్రెట్టీ బేబీ సాంగ్ ప్రోమో అయితే ఇంప్రెస్ చేసింది. ఫుల్ సాంగ్ ఎలా ఉండబోతుందో చూడాలి. శర్వానంద్, మాళవిక ఈ సాంగ్ లో మాస్ స్టెప్పులతో అలరించేలా ఉన్నారు.


# ఇంత కాన్ఫిడెన్స్ ఏంటి సామీ..

**సెట్స్ కోసమే అంత బడ్జెటా? నేచురల్ స్టార్ నాని నటిస్తున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.**



నేచురల్ స్టార్ నాని నటిస్తున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన దసరా సినిమా ఆల్రెడీ మంచి హిట్ అవడంతో ది ప్యారడైజ్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా దసరా సినిమాను మించేలా ప్యారడైజ్ ను ప్లాన్ చేస్తున్నాడు శ్రీకాంత్. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ప్యారడైజ్ దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! ఆల్రెడీ నాని ముక్కు రింగు, పచ్చ బొట్టు, పొడవాటి జడలతో సరికొత్త లుక్ లో కనిపించగా, ప్యారడైజ్ నుంచి ఇప్పటికే వచ్చిన గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతుండగా, తాజాగా మేకర్స్ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ ను వేయిస్తున్నట్టు తెలుస్తోంది. రూ.7.5 కోట్లతో భారీ సెట్ హైదరాబాద్ లోని ఫేమస్ ఫలక్‌నుమా ప్యాలెస్ ను పోలి ఉండే ఓ ఇంటి సెట్ ను ది ప్యారడైజ్ కోసం వేస్తున్నారని, ఈ సెట్ ను నిర్మించడానికి మేకర్స్ సుమారు రూ.7.5 కోట్లను ఖర్చు చేస్తున్నారని, ఈ భారీ సెట్ ను హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ కోసం హైదరాబాద్ శివార్లలో సుమారు 30 ఎకరాల్లో ఓ భారీ స్లమ్ ను సెట్ వేయగా ఇప్పుడు మరో భారీ సెట్ వేయడం విశేషం. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? త్వరలోనే మరో గ్లింప్స్ చూస్తుంటే మేకర్స్ ది ప్యారడైజ్ సినిమాకు బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. ఆల్రెడీ ఓ భారీ బడ్జెట్ తో ఎంతో పెద్ద స్లమ్ సెట్ ను వేసిన మేకర్స్ ఇప్పుడు మరో భారీ సెట్ వేస్తున్నారంటే కంటెంట్ పై వారికున్న కాన్ఫిడెన్స్ కనిపిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మూవీ గురించి మరో అప్డేట్ కూడా వినిపిస్తోంది. ది ప్యారడైజ్ నుంచి డిసెంబర్ చివర్లో లేదా జనవరి స్టార్టింగ్ లో మరో గ్లింప్స్ ను రిలీజ్ చేయాలని టీమ్ భావిస్తుందని తెలుస్తోంది. ఆల్రెడీ ప్యారడైజ్ నుంచి మొదట్లో ఓ గ్లింప్స్ రిలీజ్ చేసి దాంతో ఆడియన్స్ కు మ్యాడ్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ను ఇచ్చిన చిత్ర బృందం ఈసారి గ్లింప్స్ లో ఏం ప్లాన్ చేసిందో తెలుసుకోవాలని ఆడియన్స్ ఎంతో ఆతృతగా ఉన్నారు. %ూశ్రీంశీ =ముం% - 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! %ూఎజవతీఅంవఎవత్% మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు యంగ్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వచ్చే ఏడాది మార్చి 26న తెలుగు, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో రిలీజ్ కానున్న ఈ మూవీ ఓ వైపు షూటింగ్ చేసుకుంటూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను కూడా జరుపుకుంటోంది.

# రూ.35 కోట్ల పారితోషికం... లోకేష్‌కి మాత్రమే సాధ్యం!



తమిళ్‌తో పాటు తెలుగు, హిందీ ఇతర భాషల ప్రేక్షకులను తన విక్రమ్, ఖైదీ, లియో సినిమాలతో మెప్పించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్. ఇటీవల ఈయన రజనీకాంత్ మూవీ 'కూలీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. విక్రమ్ సినిమా రేంజ్‌లో కూలీ ఆడుతుందని, తప్పకుండా రూ.1000 కోట్ల సినిమాగా కూలీ నిలుస్తుందని అభిమానులు ఆశ పడ్డారు. కానీ కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. సినిమాలోని భారీ స్టార్‌కాస్ట్ వసూళ్లు రాబట్టడంలో విఫలం అయింది. ఆకట్టుకోని కథ, కథనం అంటూ రివ్యూలు వచ్చాయి. కూలీ సినిమా సూపర్ హిట్ అయ్యి ఉంటే ఆమీర్ ఖాన్‌తో మూవీ ప్రారంభం అయ్యేది లేదంటే రజనీకాంత్, కమల్ హాసన్‌లతో లోకేష్ కనగరాజ్ ఒక పాన్ ఇండియా మల్టీస్టారర్ మూవీని మొదలు పెట్టేవాడు. కానీ ఆ రెండు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు అనే విషయం తెల్సిందే. దుల్కర్ 'కాంత'.. మామూలు సర్ప్రైజ్ కాదు ఇది! విక్రమ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్... విక్రమ్ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్ స్థాయి ఒక్కసారిగా పెరిగింది. అంతే కాకుండా ఆయన దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు చాలా మంది హీరోలు ముందుకు వచ్చారు. కానీ కూలీ సినిమా తర్వాత మొత్తం సీన్ రివర్స్ అయింది. ఆయనకు వచ్చిన ఆఫర్లు వెనక్కి వెళ్లి పోయాయి, దర్శకుడిగా ఆయన్ను చాలా మంది పక్కన పెట్టారు అంటూ తమిళ మీడియాలో పుంకాను పుంకాలుగా రూమర్స్ వచ్చాయి. ఒకరు ఇద్దరు హీరోలు మొదట ఓకే చెప్పి ఆ తర్వాత నో అన్నారు అంటూ వార్తలు వచ్చాయి. అజిత్ తో సినిమా అంటూ ప్రచారం జరిగింది. అంది కూడా లేదు అని తేలిపోయింది. ఇప్పుడు నటుడిగా లోకేష్ కనగరాజ్ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు. దర్శకుడిగా నిరుత్సాహపరిచిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చేందుకు గాను అంతా రెడీ అయింది. అతి త్వరలోనే ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన ఉంటుంది. రణబీర్.. అప్పుడంతా అదే ధ్యాసలో ఉన్నారా? లోకేష్ కనగరాజ్ హీరోగా మూవీ... అరుణ్ మతేశ్వరన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు డీసీ అనే టైటిల్‌ను కన్ఫర్మ్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్ ఏకంగా రూ.35 కోట్ల పారితోషికంను అందుకుంటున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. నటుడిగా లోకేష్‌కి ఇది మొదటి సినిమా అనే విషయం తెల్సిందే. గతంలో ఒకటి రెండు సార్లు అలా స్క్రీన్ పై కనిపించినా, పూర్తి స్థాయి పాత్రలో నటించేది మాత్రం ఇదే మొదటి సారి. పైగా ప్రధాన పాత్రలో నటిస్తున్నది కూడా ఇదే ప్రథమం కావడంతో ఆయన సినిమాపై పెద్దగా అంచనాలు ఉండక పోవచ్చు అని విశ్లేషకులు అంటున్నారు. కానీ నిర్మాతలు మాత్రం ఈ సినిమాలో నిర్మించేందుకు గాను రూ.35 కోట్ల పారితోషికం ఇవ్వడం ద్వారా సినిమాను దాదాపుగా రూ.100 కోట్ల బడ్జెట్‌తో రూపొందించబోతున్నట్లు తెలుస్తోంది. 20 కోట్ల క్లబ్‌లో 'గర్ల్ ఫ్రెండ్'.. రష్మిక నమ్మకం నిలబడింది! %ూఎజవతీఅంవఎవత్% భారీ బడ్జెట్ మూవీగా డీసీ మేకింగ్.. హీరోగా ఇప్పటి వరకు ఒక్క సినిమాను చేయని లోకేష్ కనగరాజ్ ను హీరోగా పెట్టి మీడియం రేంజ్ బడ్జెట్ మూవీ తీయడమే నిర్మాతకు రిస్క్ అనడంలో సందేహం లేదు. అలాంటిది ఏకంగా వంద కోట్ల సినిమాను ఎలా తీస్తున్నారు అంటూ చాలా మంది సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. హీరోగా మొదటి సినిమాకు ఈ స్థాయిలో పారితోషికం తీసుకోవడం కేవలం లోకేష్ కనగరాజ్ కి మాత్రమే చెల్లిందని, ఈ స్థాయిలో పారితోషికం గతంలో ఏ హీరో తమ అరంగేట్ర మూవీకి తీసుకుని ఉండరు అంటున్నారు. ఇప్పుడు ఉన్న స్టార్ హీరోల్లో చాలా మంది హీరోల యొక్క మొదటి సినిమా బడ్జెట్ కూడా రూ.35 కోట్లు ఉండి ఉండదు అనేది విశ్లేషకుల మాట. ఇప్పుడు కూడా కొత్త హీరోలు, స్టార్ కిడ్స్ ఎంట్రీ ఇస్తున్న సినిమాలకు ఈ స్థాయిలో పారితోషికం తీసుకోవడం లేదు. ఈ ఘనత కేవలం లోకేష్ కనగరాజ్‌కి మాత్రమే దక్కిందని ఆయన సన్నిహితులు, తమిళ సినీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. పారితోషికం విషయమై యూనిట్ సభ్యుల నుంచి అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.